


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL    ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి    శనివారం 12 జూన్ 2021    సంపుటి : 02    సంచిక :325    పేజీలు : 4    వెల : రూ 3-00


## శ్రీవారిని దర్శించుకున్న జస్టిస్ ఎన్.వి.రమణ

తిరుమల తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద అర్చకులు సంప్రదాయం ప్రకారం వారికి ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.

అనంతరం శ్రీవారిని జస్టిస్ ఎన్.వి.రమణ దంపతులు దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయం వద్ద తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, తితిదే అధికారులు వారికి స్వాగతం పలికారు. తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం జస్టిస్ ఎన్.వి.రమణ దంపతులు తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకోనున్నారు.

# కేంద్ర ఉక్కుశాఖ మంత్రితో ముగిసిన సీఎం జగన్ భేటీ



ఢిల్లీ: కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ ముగిసింది. కాకినాడ పెట్రో కాంప్లెక్స్, పెట్రో వర్సిటీ ఏర్పాటుపై కేంద్రమంత్రితో సీఎం చర్చించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేయాలని ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సూచించిన ప్రత్యామ్నాయాలను సీఎం మరోసారి వివరించారు. కాకినాడ ఎస్ఈజెడ్‌లో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటును వేగవంతం చేయాలని కోరారు.వయబిలిటీ గ్యాప్ ఫండ్ విషయంలో రాష్ట్రంపై భారం లేకుండా చూడాలన్నారు. ఏపీలో కచ్చితంగా పెట్రో కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రికి కేంద్రమంత్రి తెలిపారు. వయబిలిటీ గ్యాప్ ఫండ్ విషయంలో ధర్మేంద్ర ప్రధాన్ సానుకూలత వ్యక్తం చేశారు. వచ్చేవారం ఏపీ సీఎస్, పెట్రోలియం కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేస్తామని సీఎంకు కేంద్ర మంత్రి చెప్పారు.విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పునరాలోచించాలని, దాదాపు 20 వేల మంది ఉద్యోగులు ఉపాధి పొందుతున్నారని కేంద్రమంత్రికి సీఎం తెలిపారు. ఉద్యమంలో 32 మంది ప్రాణ త్యాగంతో విశాఖ ఉక్కు వచ్చిందన్నారు. 2002-15 మధ్య స్టీల్‌ప్లాంట్ మంచి పనితీరు కనబరిచిందని కేంద్రమంత్రికి సీఎం జగన్ తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో 19,700 ఎకరాల భూమి ఉందని, స్టీల్‌ప్లాంట్‌కు ప్రస్తుతం 7.3 మిలియన్ టన్నుల

### విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరిన సీఎం వైఎస్ జగన్
### కాకినాడ పెట్రో కాంప్లెక్స్, పెట్రో వర్సిటీ ఏర్పాటుపై చర్చ

సామర్థ్యం ఉందని వివరించారు. గడ్డు పరిస్థితుల దృష్ట్యా 2014-15 నుంచి స్టీల్‌ప్లాంట్‌కు కష్టాలు వచ్చాయని తెలిపారు.సొంతంగా గనులు లేకపోవడం వల్ల ఉత్పత్తి ఖర్చు పెరిగిపోయిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు ప్రత్యామ్నాయాలను సీఎం సూచించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతంగా గనులు కేటాయించాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ రుణాలను ఈక్విటీగా మార్చాలన్నారు. మార్కెట్ ధరకు కొనుగోలు చేయడం వల్ల రూ.3,472 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. ఒడిశాలో ఉన్న ఇనుప ఖనిజం గనులను విశాఖ ప్లాంట్‌కు కేటాయించాలని సీఎం కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునే విషయంలో కేంద్ర శాఖలతో కలిసి పనిచేస్తామని సీఎం అన్నారు. సెకండ్ వేవ్ నేపథ్యంలో 7 వేల మెట్రిక్ టన్నుల ఆక్సిజన్‌ను స్టీల్‌ప్లాంట్ అందించిందని.. లక్షలాది మంది ప్రాణాలు కాపాడిందని కేంద్రమంత్రికి సీఎం వైఎస్ జగన్ వివరించారు. సుమారు గంట పాటు భేటీ కొనసాగింది. సీఎం వైఎస్ జగన్ వెంట ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, సీఎస్ ఆదిత్యనాథ్ ఉన్నారు.

# జగన్ రెండేళ్ల పాలనలో ధరలు రెండింతలు: నారా లోకేష్

అమరావతి: సీఎం జగన్‌రెడ్డి రెండేళ్ల పాలనలో ధరలు రెండింతలు పెరిగాయని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ అభివృద్ధిలో అట్టడుగు స్థానంలో ఉందన్నారు. జగన్ పాలన విధ్వంసం, విద్వేషం రెండు కళ్లుగా సాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ ట్యాక్స్‌లకు అదనంగా జగన్ ట్యాక్స్ తోడవడంతో అన్ని రేట్లూ పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాదుడురెడ్డి దెబ్బకి దక్షిణాది రాష్ట్రాల్లో పెట్రోల్ ధర.. సెంచరీ దాటి (101.61) నాటౌట్‌గా రికార్డులు సృష్టించిందని లోకేష్ ఎద్దేవా చేశారు. ఏపీని అభివృద్ధిలో అట్టడుగు స్థానం, కొవిడ్ కేసుల్లో ఐదోస్థానానికి చేర్చిన ఘనత జగన్‌దేనని సెటైర్లు వేశారు. పెట్రోల్ ధరల పెంపులో సౌత్‌లో మన రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలిపారని.. ఇది జగన్‌రెడ్డి పాపం, ప్రజలకు శాపంగా మారిందని లోకేష్ ధ్వజమెత్తారు.



# ఇలాంటి సీఎం ఎక్కడైనా ఉంటారా :: అనిత

విశాఖ: కరోనా సమయంలో ఆస్తిపన్ను పెంచడం దారుణమని తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత మండిపడ్డారు. తూతూ మంత్రంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలపై వైసీపీ ప్రభుత్వం భారీగా పన్నులు వసూలు చేస్తోందని విమర్శించారు. ఆస్తి విలువ ఆధారిత పన్నును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విశాఖలో టీడీపీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా అనిత ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కోవిడ్ నేపథ్యంలో వ్యాపారాలు లేవని, చేసుకోడానికి పనులులేవని, ఇలాంటి సందర్భంలో ఆస్తి పన్ను పెంచారంటే ఇంతకంటే దౌర్భగ్యమైన పరిస్థితి ఉంటుందా?.. ఇంతకన్న దద్దమ్మ సీఎం ఉంటారా? అని ప్రశ్నించారు. ఆస్తిపన్ను పెంపుపై కౌన్సిల్‌లో తీర్మానం లేకుండా ఎలా పెంచుతారని ఆమె నిలదీశారు. ఆస్తి పన్ను పెంచేసి ప్రజల నుంచి సొమ్ములు లాక్కుందామనే భావనలో సీఎం జగన్ ఉన్నారని, ఇలాంటి విపత్కర పరిస్థితిలో ప్రజలకు చేయూత ఇవ్వాలన్న ఆలోచన ముఖ్యమంత్రికి లేదని విమర్శించారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోడానికి, దాచుకోడానికి తప్పించి ప్రజలను ఉద్ధరించే ఒక్క నాయకుడు ఆ పార్టీలో లేరని దుయ్యబట్టారు. పెంచిన ఆస్తి పన్నును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో పోరాటం చేస్తామని అనిత స్పష్టం చేశారు.



# ముగిసిన సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటన



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని 3 గంటల ప్రాంతంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం గన్నవరం నుండి రోడ్డు మార్గంలో తాడేపల్లి నివాసానికి బయలుదేరారు. సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్ర మంత్రులు అమిత్‌షా, పీయూష్ గోయల్, షెకావత్, జవదేకర్, ధర్మేంద్ర ప్రధాన్, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్‌లను కలిశారు. వారితో రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను సీఎం చర్చించారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర మంత్రులు హామీ ఇచ్చారు.రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్న సీఎం వైఎస్ జగన్.. రాత్రి వరకు సమావేశాలతో బిజీగా గడిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సీఎం వైఎస్ జగన్ నిన్న రాత్రి 9 గంటల నుంచి 10.35 వరకు సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సుహృద్భావ వాతావరణంలో సమావేశం సాగింది. అలాగే శుక్రవారం ఉదయం కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సీఎం భేటీ అయ్యారు.

# కేఎల్ వర్సిటీకి... 'వన్ డిస్ట్రిక్ట్ వన్ గ్రీన్ ఛాంపియన్' స్వచ్ఛతా అవార్డు...



అమరావతి : కేఎల్ విశ్వవిద్యాలయానికి కేంద్రం... 'వన్ డిస్ట్రిక్ట్ వన్ గ్రీన్ ఛాంపియన్' అవార్డును ప్రకటించింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ విద్యా మండలి(ఎంజీఎన్‌సీఆర్ఈ)... స్వచ్ఛ భారత్ చొరవకు చేసిన కృషికి విద్యా సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. పరిశుభ్రత, పచ్చదనం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రీన్ క్యాంపస్ డ్రైవ్, కోవిడ్-19 అనంతర జాగ్రత్తలు పాటించడం, ఇతర సామాజిక దూర ప్రమాణాలను పాటించడం వంటి వివిధ పారామితులు ఈ అవార్డు ముసాయిదాలో ఉంటాయి. "భారతదేశాన్ని పరిశుభ్రంగా మార్చే క్రమంలో మా వంతు కృషికి గర్వపడుతున్నాం. సామాజిక బాధ్యతను అత్యంత చిత్తశుద్ధితో అందించడంలో మా నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనం. ఆరోగ్యకరమైన మరియు ప్రభావవంతమైన వాతావరణాన్ని అందించడం విద్యార్థుల అభివృద్ధి కేఎల్ విశ్వవిద్యాలయం ముఖ్యోద్దేశం.

మనకోసం సృష్టించిన బెంచ్ మార్కును సాధించడానికి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాల్సిన క్రమంలో... పలు అంశాలు, జాగ్రత్తలను తీసుకోవడం జరిగింది.ఇది... ఆయా విభాగాలు, శాఖలు, సామాజిక సేవా డ్రైవ్‌ల సమిష్టి కృషి ఫలితం. తద్వారా... క్యాంపస్‌ను ఆకుపచ్చగా, పరిశుభ్రంగా నిర్వహించడంలో విద్యార్థులు, సిబ్బంది సహకారం ఎంతగానో ఉన్నాయి. కరోనా మహమ్మారి పరిస్థితుల్లో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన క్రమంలోనే ఈ కృషి జరుగుతోంది'... అని కేఎల్ వర్సిటీ ప్రెసిడెంట్ కొనేరు సత్యనారాయణ పేర్కొన్నారు.

# మోదీని కలిసిన యోగి ఆదిత్యనాథ్

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో త్వరలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందన్న ఊహాగానాల మధ్య ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధాని మోదీని శుక్రవారంనాడు కలుసుకున్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటన కోసం గురువారంనాడు వచ్చిన యోగి ఆదిత్యనాథ్ ప్రధానితో భేటీ అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసానికి వెళ్లారు. హోం మంత్రి అమిత్‌షాను ఇప్పటికే ఆయన కలుసుకున్నారు..యూపీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గాన్ని విస్తరించనున్నట్టు కొద్దిరోజులుగా ఊహాగానాలు వస్తున్నాయి. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు, కోవిడ్ పరిస్థితిని చక్కబెట్టడానికి సంబంధించి కొన్ని వర్గాల్లో అసంతృప్తులు వెలుగుచూస్తున్న నేపథ్యంలో పార్టీని పటిష్టం చేసేందుకు కొద్దిరోజులుగా అధిష్టానం కసరత్తు



చేస్తోంది. యోగి సర్కార్‌లోని మంత్రులు, నేతల అభిప్రాయాలను కూడా సేకరించి వ్యూహరచన సాగిస్తోంది. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం మెరుగుపరచేందుకు ఈ వారం మొదట్లో లక్నోకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ వచ్చారు. 2022లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో 403 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 300కు పైగా సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ 49, బీఎస్‌పీ 18, కాంగ్రెస్ 7 స్థానాలు గెలుచుకున్నాయి

# రఘురామకృష్ణరాజును డిస్‌క్వాలిఫై చేయండి


### లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేసిన మార్గాని భరత్



న్యూఢిల్లీ: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ మీద నర్సాపురం నుంచి ఎంపీగా ఎన్నికై, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కె. రఘురామకృష్ణరాజు పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ మార్గాని భరత్ ఫిర్యాదు చేశారు. రఘురామకృష్ణరాజు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ చేసిన వ్యాఖ్యలపై గతంలోనే తాము ఆధారాలను లోక్ సభ స్పీకర్‌కు సమర్పించామని భరత్ రామ్ తెలిపారు. అనేక పర్యాయాలు రఘురామకృష్ణరాజు డిస్ క్వాలిఫికేషన్‌కు సంబంధించి స్పీకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అతిక్రమించిన రఘురామకృష్ణరాజును వెంటనే డిస్ క్వాలిఫై చేయాల్సిందిగా ఈరోజు మరోసారి లోక్ సభ స్పీకర్ ను కలిసి విజ్ఞప్తి చేశామని భరత్ తెలిపారు.

# హస్తిన చీకటి ఒప్పందం ఏమిటో..?! : దేవినేని

విజయవాడ: సీఎం జగన్ ఢిల్లీ ఎందుకు వెళ్లారో స్పష్టం చేయాలని తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో పోలవరం పనులు 71 శాతం పూర్తయ్యాయన్నారు. స్పిల్‌వే ద్వారా 2019 జూలైలో పోలవరం నుంచి నీళ్లను పంపించినట్లు, అదే నీటిని వైసీపీ ప్రభుత్వం మళ్లీ పంపించి మరోసారి ప్రారంభించటం శోచనీయమన్నారు. నిర్వాసితులకు ఎకరాకు పది లక్షలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. నిర్వాసితులను బెదిరించి బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని మండిపడ్డారు. రెండేళ్లలో పోలవరం ప్రాజెక్ట్‌కు ఎంత ఖర్చు పెట్టారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని జగన్ ఎందుకు కలవలేదని ప్రశ్నించారు. హస్తినలో జరిగిన చీకటి ఒప్పందం ఏమిటో చెప్పాలని నిలదీశారు. బాబాయిది గుండెపోటా..? మర్డర్ పోటా..? చెప్పాలని దేవినేని ఉమ ప్రశ్నించారు.



# సంపాదకీయం

**శనివారం 12 జూన్ 2021**

## 2019 తర్వాత అంతా ఖేదమే....

నరేంద్ర మోదీ నాయకత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (ఎన్ డీ ఏ) 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. కూటమిలోని ఒక్క భారతీయ జనతా పార్టీనే ఏకంగా 303 సీట్లు సాధించి తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది. కాంగ్రెస్ కు కనీసం విపక్ష హోదా సైతం లభించలేదు. ఇక ఇతర చిన్నాచితక పార్టీల సంగతి చెప్పక్కర్లేదు. ఎవరు అంగీకరించినా, అంగీకరించనప్పటికీ పార్టీకన్నా నరేంద్ర మోదీ పాలనా దక్షతే అఖండ విజయానికి కారణమని చెప్పడం అతిశయోక్తి కానే కాదు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన వివిధ రాష్ట్రాల్లో కమలం విజయ కేతనం ఎగుర వేస్తుందని వివిధ పార్టీలతో సహా రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. ఈ అంచనాలు తప్పని వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చాటాయి.నరేంద్ర మోదీ ఏమీ తిరుగులేని నాయకుడు కాదని, ఆయన హవా ఎల్లకాలం నడవదని నిరూపించాయి. 2019 నుంచి నేటివరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అసోంలోనే భాజపా అధికారాన్ని కాపాడుకోగలిగింది. కొన్ని రాష్ట్రాల్లో అధికారాన్ని విపక్షాలకు అప్పగించాల్సి వచ్చిందన్నది చేదు నిజం. 2019 పార్లమెంటు ఎన్నికల అనంతరం అదే ఏడాది అక్టోబరులో మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కమలం వాడిపోయింది. ఈ రెండు చోట్లా పార్టీ అధికారంలో ఉన్న విషయం ఇక్కడ గమనార్హం. అయిదేళ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పార్టీని విజయ తీరాలకు చేర్చలేకపోయారు. 288 సీట్లకు కమలం పార్టీ కేవలం 102 సీట్లే సాధించి విపక్షానికి పరిమితమైంది. 90 సీట్లుగల హర్యానాలో భాజాపా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ 40 సీట్లతో అధికారానికి దూరంగా ఉండిపోయారు. చివరికి 10 సీట్లు గల జననాయక్ జనతా పార్టీ మద్దతుతో సర్కారు ఏర్పాటైంది. 2019 నవంబరులో జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజాపా అధికారాన్ని కోల్పోయింది. హేమంత్ సొరేన్ ఆధ్వర్యంలోని జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) అధికారాన్ని హస్తగతం చేసుకుంది. 2020 ఫిబ్రవరిలో జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకుంది. ఇక్కడ భాజపా కేవలం 8 సీట్లకే పరిమితమైంది.2020 అక్టోబరు, నవంబరుల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా 74 సీట్లతో రెండో స్థానం వద్దే ఆగిపోయింది. 75 సీట్లతో లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ రాష్ట్రీయ జనతాదళ్ అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలలో జరిగిన అయిదు రాష్టాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలను కమలం పార్టీ అందుకోలేకపోయింది. తమిళనాడు, కేరళల్లో కనీసం ఖాతా తెరవలేకపోయింది. కేరళలో ఉన్న ఒక్క 'నెమాం' సీటునూ నిలుపుకోలేకపోయింది. పశ్చిమ బెంగాల్లో హడావిడి చేసినప్పటికీ అధికారానికి ఆమడ దూరంలోనే నిలిచిపోయింది. మోదీ, షా, నడ్డా వంటి అతిరథ మహారథులు రంగంలోకి దిగినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈశాన్య రాష్ట్రమైన అసోంలో అధికారాన్ని నిలుపుకోవడం పార్టీకి పెద్ద ఊరట. జాతీయ జనాభా పట్టిక (ఎన్ పి ఆర్), జాతీయ పౌర పట్టిక (ఎన్ ఆర్ సి) వ్యతిరేక ఉద్యమాలు, బోడో పీపుల్స్ ఫ్రంట్ దూరమైనప్పటికీ అసోం పీఠాన్ని మళ్లీ అధిష్టించడం అంత తేలికైన విషయం కాదు.తమిళనాడులో బోణీ కొట్టనప్పటికీ పక్కనే గల కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ప్రభుత్వంలో రెండో అతిపెద్ద భాగస్వామిగా నిలబడటం పార్టీకి ఎంతో ఊరట కలిగించింది. 30 సీట్లు గల పుదుచ్చేరిలో అధికార ఎన్నార్ కాంగ్రెస్ 10 సాధించగా, 6 సీట్లతో భాజపా రెండో అతిపెద్ద పార్టీగా అవతరించడం, ప్రభుత్వంలో భాగస్వామి కావడం సాధారణ విషయం కాదు. 2016 ఎన్నికల్లో పార్టీకి ఇక్కడ డిపాజిట్లే దక్కని నేపథ్యంలో పార్టీ సాధించిన ప్రస్తుత విజయం పెద్దదే అని చెప్పక త ప్పదు. మొత్తానికి 2019 ఎన్నికల అనంతరం జరిగిన 10 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నరేంద్ర మోదీ తిరుగులేని నేత, బీజేపీ ఎదురులేనిపార్టీ ఏమీకాదన్న విషయాన్ని తేల్చి చెప్పాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు అప్రమత్తం కావడానికి ఈ ఫలితాలు ఓ హెచ్చరిక లాంటివి.

# వానలపైనే ఆశలు



కర్నూలు, జూన్ 11, (న్యూస్ పల్స్)ఈ ఏడాదైనా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి అప్పుల ఊబిలో నుంచి గట్టెక్కేలని ఈ ఖరీఫ్‌పై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా తాము చేసుకున్న అప్పులు, ఒక పక్క కుటుంబ పోషణకై రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. రైతే రాజు అన్న నానుడి ఒకప్పటి మాట. రైతు పంట పండితేనే ప్రతి ఒక్కరికి అన్నం అనేది జగమెరిగిన సత్యం. రైతుకు ప్రస్తుతం సమాజంలో మర్యాద లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే వర్షాలు సక్రమంగా కురవక పోవడంతో ఆయన పెట్టిన పెట్టుబడి సైతం చేతికి రాకపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక పోతున్నారు. రైతు కోసం కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ఎన్ని పథకాలు పెట్టిన గిట్టుబాటు ధరలేక మధ్య దళారుల చేతిలో మోసపోతున్నారు. మరోపక్క ఫర్టిలైజర్ షాపుల యజమానులు తమ దగ్గర నిల్వ ఉండి అమ్ముడుపోని క్రిమిసంహారక మందులను మాయమాటలు చెప్పి రైతుకు అంటగడుతున్నారు. రైతుకు ఎలాంటి మందు అవసరమో పంట పొలాలకు వెళ్లి పంటకు ఏ రోగం వచ్చిందో గుర్తించి ఆ మందు కొనాలని సూచించాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉంది. వ్యవసాయ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతుండటంతో డీలర్లకు ఇష్టారాజ్యంగా తయారయిందనే ఆరోపణలున్నాయి. గత రెండు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతన్నలకు ఏ పంట కూడా చేతికి రాలేదు. కుటుంబ పోషణ భారమై బెంగళూరు, హైదరాబాద్, ముంబాయి తదితర సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్కడున్న కూడా వారికి తమ పంట పొలాలపై ఆశ పోవడం లేదు. అక్కడి నుంచి గ్రామాలకు చరవాణి ద్వారా మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నాయా, ఈ ఏడాది ఏ పంటలు వేస్తే బాగుంటుంది అని తెలుసుకుంటున్నారు. దీన్ని బట్టి చూస్తే రైతన్నలకు పంటలు పండించడంలో ఎంత ఆసక్తి ఉందో ఇట్టే అర్థమవుతుంది. రైతులకు ఆసరాగా నిలవాల్సింది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ఏ పథకాలు ప్రవేశ పెట్టిన, పంట నష్టపరిహారమైనా పూర్తి స్థాయిలో నేటి వరకు అందడం లేదు. గత టిడిపి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల వ్యక్తిగత ఖాతాల్లో పైకం జమ చేసింది. అది కూడా కొందరు రైతులకు అందితే మరికొంతమంది రైతులకు అందలేని పరిస్థితి. ప్రస్తుత వైసిసి ప్రభుత్వం అక్టోబర్ నుంచి రైతు భరోసా పథకం ద్వారా ఒక్కో రైతుకు రూ.12,500 ఇస్తామని ప్రకటించింది. ఎంతమంది రైతులకు న్యాయం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. రైతన్నలు మాత్రం మాకు ప్రభుత్వం అందించిన పరిహారం ఏ మూలన సరిపోదని, సమృద్ధిగా వర్షాలు కురిసి మంచిగా పంటలు పండితే మేము ఇంకొకరికి సహాయం చేసే స్థితికి ఎదుగుతామని పేర్కొంటున్నారు

# జేసీ బ్రదర్స్ సైలెంట్...




అనంతపురం, జూన్ 11, (న్యూస్ పల్స్)జేసీ బ్రదర్స్ సైలెంట్ అయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో కూడా పెద్దగా పాల్గొనడం లేదు. తెలుగుదేశం పార్టీకి మద్దతుగానే ఉన్నప్పటికీ వారు తమ సొంత ఇమేజ్ నే నమ్ముకుని వెళ్లాలని నిర్ణయించుకున్నట్లుంది. అందుకే ఎలాంటి వివాదాలకు వెళ్లకుండా ఈ మూడేళ్లు తమ పని తాముచేసుకోవాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు. అధికార పార్టీతో అనవసరంగా వివాదాలు పెట్టుకుని కష్టాలుకొని తెచ్చుకోవద్దని జేసీ దివాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు హితబోధ చేసినట్లు తెలిసింది.జేసీ కుటుంబానికి పార్టీ కంటే సొంతంగా పట్టుంది. ముఖ్యంగా తాడిపత్రి వంటి నియోజకవర్గంలో జేసీ బ్రదర్స్ కు ఇప్పటికీ చెక్కు చెదరని ఓటు బ్యాంకు ఉంది. కాంగ్రెస్ లో ఉన్నా, టీడీపీ లో ఉన్నా ఆ ఓటు బ్యాంకుకు ఎలాంటి నష్టం జరగకుండా వారు ఇప్పటి వరకూ కాపాడుకుంటూ వస్తున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ తాడిపత్రిలో టీడీపీ జెండా ఎగరగలిగిందంటే అది జేసీ బ్రదర్స్ సత్తా అని చెప్పక తప్పదు. ఈ గెలుపునకు, పార్టీకి ఎటువంటి సంబంధం లేదు.ఇప్పుడు జేసీ బ్రదర్స్ ముందున్న లక్ష్యం 2024 అసెంబ్లీ ఎన్నికలు. తాడిపత్రిని తిరిగి కైవసం చేసుకోవలన్నది వారి గోల్. అందుకోసమే ఇప్పటి నుంచే పూర్తిగా జేసీ బ్రదర్స్ తాడిపత్రిపైనే దృష్టి కేంద్రీకరించారు. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ గా ఉన్న జేసీ ప్రభాకర్ రెడ్డి వివాదాలకు వెళ్లకుండా పట్టణ అభివృద్ధిపై నే దృష్టి పెట్టారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లోనూ జేసీ బ్రదర్స్ పెద్దగా పాల్గొనడం లేదు. వాళ్లు కేవలం వ్యక్తిగత కార్యక్రమాలను పెట్టుకుని ఇటు క్యాడర్ ను ఉత్సాహ పరుస్తున్నారు.ఇప్పటికే జేసీ ప్రభాకర్ రెడ్డి అనేక కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చారు. మరికొన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడవద్దని జేసీ బ్రదర్స్ నిర్ణయించు కున్నట్లు తెలిసింది. మూడేళ్ల పాటు మౌనంగా ఉండటమే బెటర్ అని వారు నిర్ణయించుకున్నారు. తప్పుడు కేసులు పెడితే అప్పుడు చూసుకోవచ్చన్న ధోరణిలో ఉన్నారు. వారు పార్టీ మీద కూడా పెద్దగా ఆధారపడదలచుకోలేదు. బాబు సమావేశాలకు కూడా వారు దూరంగా ఉంటున్నారు. మొత్తం మీద జేసీ బ్రదర్స్ మరో మూడేళ్ల పాటు మౌనంగా ఉండటమే బెటర్ అన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# అమ్మో...ఎలుగుబంటి



శ్రీకాకుళం, జూన్ 11, (న్యూస్ పల్స్)ఎలుగుబంటిని చూస్తే ఉద్దానం ప్రజలు తారెత్తిపోతున్నారు. మనుషులను చూసి భయపడి పరుగులు తీసే భల్లూకం దాడి చేసే పరిస్థితికి రావడంతో తీరప్రాంతం, ఉద్దానం పల్లెలు వణికిపోతున్నాయి. వేసవిలో జీడితోటల నేపథ్యంలో మందస, సోంపేట, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో ఎలుగుబంట్లు సంచరిస్తుంటాయి. ఇప్పటివరకు మనుషులను గాయపర్చడం తప్ప, చంపిన సందర్భాలు తక్కువ. ఇటీవల మాత్రం మనిషి కనిపిస్తే చాలు.. దాడి చేసే పరిస్థితి ఉండడంతో జీడితోటలపై ఆధారపడి బతుకుతున్నవారంతా ఆందోళన చెందుతున్నారు. . మార్చి మొదలు జూన్ చివరివరకు జీడి తోటల్లో దిగుబడులు వస్తుంటాయి. ఉద్దానం అంతటా జీడితోటల మధ్యలో గ్రామాలు ఉన్నాయి. ఈ నాలుగు నెలల్లో ఉద్దానంలో జీడిపండు సువాసనను పసిగట్టి ఎలుగుబంట్లు తోటల్లోకి ప్రవేశించి క్షుద్బాధ తీర్చుకుంటాయి. రాత్రంతా తోటలు, నివాసిత ప్రాంతాల పరిధిలో తిరుగుతూ పగలు నిద్రావస్థలో ఉంటాయి. వాతావరణంలో నెలకొన్న మార్పులు, ఉద్దానం తోటల్లో నీటికొరత నేపథ్యంలో రాత్రిపూట ఇళ్లల్లోకి ప్రవేశిస్తుంటాయి. ఇప్పటివరకు ఇళ్లల్లో ప్రవేశించినా నూనె, ఇతర వస్తువులు తిని వెళ్లడం తప్ప మనుషులకు ఎలాంటి హాని కలిగించే పరిస్థితి లేదు. ఎలుగుబంట్లు ఆత్మరక్షణ కోసమే దాడికి పాల్పడుతుంటాయి. వాటిని కవ్వించకపోతే ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవు. కొన్ని ప్రత్యేక పరిస్థితులు, మతిస్థిమితం తప్పిన పరిస్థితుల్లో మాత్రమే వ్యక్తులపై దాడులకు పాల్పడతాయి. ఎర్రముక్కాం సంఘటనలో ఎలుగుబంటికి రేబిస్ వ్యాధి సోకడంతో మతిస్థిమితం తప్పి బీభత్సం సృష్టించిన పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికీ పలుమార్లు రైతులకు తారసపడినా ఎవరినీ ఏమీ చేయని జంతువు ఒక్కసారి విరుచుకుపడడానికి మతిస్థిమితం లేకనే ఇలా జరిగి ఉంటుంది. తోటల్లో నక్కలు కరిస్తే ఇలాంటి పరిస్థితి తలెత్తుతుంది. ఉద్దానం తోటల్లోని ఎలుగుబంట్లను జంతు ప్రదర్శనశాలకు తరలించాల్సి ఉంది.ఈ ఏడాది మాత్రం మనిషి కనిపిస్తే దాడికి దిగే పరిస్థితి నెలకొనడంతో ఉద్దానం పల్లెల్లోని ప్రజలు వణుకుతున్నాయి.ఎలుగుబంటి బీభత్సం సృష్టించే పరిస్థితికి చేరుకోవడం వెనుక కారణాలపై పశువైద్యనిపుణులు సైతం విస్మయం వ్యక్తంచేస్తున్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప, ఎలుగుబంటి వ్యక్తులను బలి తీసుకొనే పరిస్థితి ఉండదని వారు స్పష్టం చేస్తున్నారు.ఎలుగుబంట్లు ఆహారం, నీరు దొరకనందునే ఉద్దానం జీడి తోటలకు వలస వస్తున్నాయి. జాతీయ రహదారికి పడమర వైపున మహేంద్రగిరులు, తూర్పువైపున ఉద్దాన ప్రాంతం ఉండడంతో వన్యమృగాల సంచారం ఇరువైపులా ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో మహేంద్రగిరుల పరిధిలో నీటి వనరులు అడుగంటిపోవడం, ఆహారం కొరత ఏర్పడడంతో ఉద్దాన ప్రాంతానికి ఎలుగుబంట్లు చేరుతాయి. ఉద్దానంలో 1.25 లక్షల ఎకరాలలో జీడి, మామిడి, ఇతర ఉద్యానతోటలు సాగవుతున్నాయివరుసగా సంభవిస్తున్న సంఘటనల నేపథ్యంలో రైతులు జీడితోటలకు వెళ్లాలంటే ఆందోళన చెందుతున్నారు. జీడిపండ్లను తినేందుకే ఎలుగుబంట్లు ఉద్దానం తోటలకు వలసలు వచ్చి స్థిరపడిపోయాయి. మందస మండలం రట్టి, బహడపల్లి పరిధిలోని కొండ ప్రాంతం వీటికి ఆవాసంగా మారడంతో ఏడాది పొడవునా ఉద్దానంలోనే ఇవి ఉంటున్నాయి. అటవీశాఖ అధికారుల అంచనా మేరకు ఉద్దానంలో 60 ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. ఎర్రముక్కాంలో జరిగిన సంఘటనతో ఉద్దానం అంతా ఉలిక్కిపడింది. ఏడాదిలో నాలుగు నెలల పాటు తోటల్లోనే జీవనం సాగించే ఉద్దానం ప్రజలను ఈ బీభత్సం ఆందోళనకు గురిచేస్తుంది

# నవీన్ లా ఉన్నా బాగుండేది..
# తమ్ముళ్ల అంతర్మథనం

గుంటూరు, జూన్ 11, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇక మారరు. ఆయన వ్యూహాలు పాత పద్ధతిలోనే కొనసాగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఇక ఒంటరిగా పోటీ చేసే అవకాశం లేదని ఆయన పదే పదే సంకేతాలు ఇస్తున్నారు. ఇది క్యాడర్ లో, నేతల్లో ధైర్యం నింపేందుకే అని చెబుతున్నా జరగబోయేది అదే. పొత్తులతోనే చంద్రబాబు వచ్చే ఎన్నికలకు వెళతారన్నది వాస్తవం. కులాలు, మతాల పరంగా, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండాలంటే ఒంటరిపోరుకు స్వస్తి చెప్పాల్సిందేనన్నది చంద్రబాబు నిర్ణయం.నిజానికి చంద్రబాబు ఎప్పుడూ ఒంటరిగా పోటీ చేసి గెలవలేదు.

2019 ఎన్నికల్లో అతి విశ్వాసంతో ఆయన ఒంటరిగా ఎన్నికలకు వెళ్లి బొక్కా బోర్లా పడ్డారు. ఏపీకి తనను మించిన నేత లేడనే భావించడమే ఆ ఎన్నికల్లో చంద్రబాబు ఒంటరి పోరుకు కారణంగా చెప్పాలి. బీజేపీ పై ఉన్న వ్యతిరేకత తనకు అనుకూలంగా మారుతుందని చంద్రబాబు భావించారే తప్పించి, జగన్ కు అనుకూలంగా మారుతుందని ఊహించలేకపోయారు.ఇక చంద్రబాబు ఇప్పుడు బీజేపీ, జనసేన మీదనే ఆశలు ఎక్కువగా పెట్టుకున్నారు. వారితో కలసి వెళితేనే 2024 ఎన్నికల్లో విజయం దక్కుతుందన్నది చంద్రబాబు ఆలోచన. అయితే బీజేపీ ఎంతమేరకు సహకరిస్తుందో లేదో తెలియదు. కానీ బీజేపీతో మాత్రం సఖ్యతగానే వెళ్లాలనుకుంటున్నారు. నిజానికి ఇప్పుడు బీజేపీపై దేశ వ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో దానికి దూరంగా ఉండటమే బెటర్. నిజానికి పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో మమత బెనర్జీ బీజేపీని ఢీ కొట్టి మరీ తిరిగి అధికారాన్ని నిలుపుకోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు.మమత బెనర్జీ లా చంద్రబాబు ఎఫెన్స్ లా వెళ్లకపోయినా, కనీసం నవీన్ పట్నాయక్ మాదిరి వ్యవహరించి ఉంటే బాగుండేదని పార్టీలో పలు సూచనలు విన్పిస్తున్నాయి. నవీన్ పట్నాయక్ ఎప్పుడు బీజేపీతో పొత్తులు పెట్టుకోలేదు. అలాగని తగవులు పెట్టుకోలేదు. దీనిని వదిలేసి బీజేపీ తో పొత్తు కోసం వెంపర్లాడటం, చంద్రబాబు ఆరాటం పార్టీలో చర్చనీయాంశమైంది. తమ అధినేత ఎన్నికలకు మూడేళ్ల ముందు నుంచే బీజేపీ భజన చేయడం తగదన్న కామెంట్స్ ఆ పార్టీ నుంచి విన్పిస్తున్నాయి. మొత్తం మీద చంద్రబాబు పొత్తుల కోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలు పెట్టారనుకోవాలి. కానీ అది ఎంతవరకూ సాధ్యమనేది కాలమే సమాధానం చెప్పాలి.

# వియ్యాలవారితో ఇక కయ్యాలే..

రాజమండ్రి, జూన్ 11, (న్యూస్ పల్స్)టీడీపీలో వియ్యంకులు అంటే చాలా మందే ఉన్నారు.. బాలయ్య ? చంద్రబాబు, గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్యేలు జీవీ.ఆంజనేయులు-కొమ్మాలపాటి శ్రీధర్‌బాబు, ఆదిరెడ్డి, కింజారపు, బండారు ఫ్యామిలీలే కాదు.. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, పుట్టా సుధాకర్ యాదవ్ కూడా వియ్యంకులే. పైన చెప్పుకున్న వియ్యంకులు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గెలిచి తమ ప్రాంతాల్లో చక్రం తిప్పారు. అయితే పుట్టా, యనమల మాత్రం తమ తమ నియోజకవర్గాల్లో ఓడి పట్టు కోల్పోయి.. నామినేటెడ్ పదవులతో చక్రం తిప్పారు. 2014లో పార్టీ గెలిచినప్పుడే కాకుండా.. 2019లో పార్టీ ఓడినప్పుడు కూడా ఈ ఇద్దరు వియ్యంకుల కుటుంబాలు తమ నియోజకవర్గాల్లో చిత్తుగా ఓడిపోయాయి.ఈ ఇద్దరు వియ్యంకుల్లో సీనియర్ అయిన యనమల ఫ్యామిలీ తునిలో 2004 తర్వాత గెలుపు అన్న మాటే మర్చిపోయింది. మొత్తంగా మూడు సార్లు ఓడిన యనమల ఫ్యామిలీకి తునిలో పట్టే లేకుండా పోయింది. 2014 ఎన్నికల్లో యనమల ఫ్యామిలీ ( సోదరుడు కృష్ణుడు) ఓడినా టీడీపీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్సీగా ఉన్న యనమల ఏకంగా ఆర్థికమంత్రి అయిపోయారు. ఇక ఆయన సోదరుడు ఓడినా ఏపీలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి ఏకంగా తుని ఏఎంసీ చైర్మన్ పదవి ఇప్పించుకున్నారు. అంటే పార్టీ కేడర్‌ను వీరు ఏ మాత్రం గుర్తించలేదన్నది అర్థమవుతోంది.ఇక మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. యనమల బాబుపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తే ఆయనకు ఏకంగా టీటీడీ చైర్మన్ పదవి కట్టబెట్టారు. ఈ పదవి కోసం నాడు టీడీపీలో మహామహులు అయిన నాయకులు పోటీలో ఉన్నా కూడా బాబు సుధాకర్ యాదవ్‌కే ఇచ్చారు. ఎన్నికలు అయ్యి జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా సుధాకర్ యాదవ్ ఈ పదవిలోనే కొనసాగారు. పార్టీ గెలిచినప్పుడు కూడా ఓడిన ఈ వియ్యంకులకు చంద్రబాబు మంచి మంచి పదవులు ఇచ్చినా కూడా వారు ప్రజలకు చేరువ కాలేకపోయారు. పార్టీ గెలిచినప్పుడు చిత్తుగా ఓడి.. పార్టీ ఓడినప్పుడు కూడా వీరు చిత్తుగానే ఓడిపోయారు.అలాంటప్పుడు చంద్రబాబు వీరిని ఎందుకు నెత్తిన పెట్టుకుని మోస్తున్నారన్న విమర్శలు పార్టీ నేతల్లోనే వస్తున్నాయి. గుడ్డిలో మెల్ల ఏంటంటే ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో తునిలో టీడీపీ అడ్రస్ పూర్తిగా గల్లంతు కాగా.. మైదుకూరు రాష్ట్ర స్థాయిలోనే టీడీపీ గెలవాల్సిన రెండో మున్సిపాల్టీగా నిలవాల్సి ఉండేది. మైదుకూరులో 24 వార్డుల్లో టీడీపీ 12 గెలిచింది. అటు వైసీపీకి 11, జనసేనకు ఒక వార్డు వచ్చింది. అయితే ఎమ్మెల్యే, ఎంపీ ఓటుతో పాటు జనసేన కౌన్సెలర్‌తో చివరకు వైసీపీ మున్సిపల్ పీఠం దక్కించుకుంది. పుట్టాకు ఎక్కువ కౌన్సెలర్ సీట్లు గెలుచుకున్నామన్న ఆనందం కూడా లేకుండా పోయింది. ఏదేమైనా ఈ వియ్యంకులకు వచ్చే ఎన్నికలే చివరి ఛాన్స్ కానున్నాయి. ఇప్పటికే వీరిని ఓడినా పదవులు ఇస్తూ భరిస్తూ వస్తోన్న చంద్రబాబు వచ్చే ఎన్నికల తర్వాత భరిస్తే మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంది. మరి వచ్చే ఎన్నికల్లో ఈ వియ్యంకులు తమ పట్టు నిలుపుకుంటారో ? లేదో ? చూడాలి.

# మండలి ఖాళీ అయిపోతోందిగా...

విశాఖపట్టణం, జూన్ 11, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ ఇపుడు మాజీలకు నిలయంగా మారుతోంది. 2014 ఎన్నికల్లో వందకు పైగా ఎమ్మెల్యేలు ఉన్న పార్టీ కాస్తా అయిదవ వంతుకు పడిపోయింది. దాంతో పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యేలు పార్టీలో తేలారు. వారికి తోడు అన్నట్లుగా గత రెండేళ్లలో రాజ్య సభ్య సభ్యులు, శాసన మండలి సభ్యులు మాజీలు అయ్యారు. ఇక తాజాగా మరికొందరు మాజీలు కాబోతున్నారు. ఉత్తరాంధ్రా జిల్లాల్లో చూసుకుంటే ఇక అధికార వైభోగాలు టీడీపీకి గతమే అన్నట్లుగా సీన్ మారుతోంది. మూడు జిల్లాలో ఒకనాడు అటు పెద్ద సభతో పాటు ఇటు అసెంబ్లీలో లోక్ సభలో అంతా పసుపు తమ్ముళ్ళే కనిపించేవారు. వైసీపీ ప్రభంజనం మూలంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు మాజీలై మూలకు చేరితే ఇపుడు వారి సరసన మరికొందరు చేరబోతున్నారు.టీడీపీలో కాస్తా పెద్ద గొంతు చేసే ఎమ్మెల్సీలు కొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్నారు. అనకాపల్లి నుంచి టీడీపీ వాయిస్ ని గట్టిగా వినిపించే బుద్దా నాగజగదీశ్వరరావు పదవీ కాలం ఈ నెల 18తో పూర్తి అయిపోతోంది. ఆయన బాబుకు అండగా ఉంటూ వైసీపీ మీద గట్టిగా విరుచుకుపడే నేతగా గుర్తింపు పొందారు. దాదాపుగా ప్రతీ రోజూ పార్టీ వాణిని వినిపించే నేతగా కూడా ఆయనకు అటు మీడియాలోనూ ఇటు పార్టీలోనూ గుర్తింపు ఉంది. మరి అటువంటి జగదీష్ రిటైర్ కావడం అంటే టీడీపీకి పెద్ద షాక్ గానే చూడాలి.ఇక రూరల్ జిల్లాలో చూసుకుంటే ఎంపీగా ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా అనేక పదవులు నిర్వహించిన పప్పల చలపతిరావు కూడా రిటైర్ కాబోతున్నారు. ఆయన కూడా ఇదే నెలలో మాజీ ఎమ్మెల్సీ కాబోతున్నారు. బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన పప్పల ఎన్టీయార్ హయాం నుంచి టీడీపీలో చురుకుగా ఉన్నారు. ఆయన ఊరకే విమర్శలు చేయరు అన్న పేరుంది. సమర్థుడైన నేతగా ఉన్న పప్పల మాజీ అయితే టీడీపీకి రూరల్ లో పట్టు ఇంకా జారుతుందని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అలాగే విజయనగరం జిల్లాలో బీసీ నేతగా మాజీ జిల్లా ప్రెసిడెంట్ గా ఉన్న ద్వారపురెడ్డి జగదీష్ కూడా మాజీ ఎమ్మెల్సీ కాబోతున్నారు. ఆయన కూడా టీడీపీ ఎదుగుదలకు విశేష కృషి చేశారు. మరి అధికార పదవులు లేకపోతే ఈ నేతలకు మీడియా గుర్తింపు కూడా ఇపుడు దొరకడం కష్టమే అంటున్నారు.ఉత్తరాంధ్రాలో తిప్పి తిప్పి చూస్తే ఇద్దరు నేతలు మాత్రమే టీడీపీకి పెద్దల సభలో మిగిలారు.

# బెర్తు కోసం అంబటి ఆశలు



గుంటూరు, జూన్ 11, (న్యూస్ పల్స్)అంబటి రాంబాబు సీనియర్ రాజకీయ నేత? ఆయన ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్నా? ఆయన రాజకీయం అప్పుడెప్పుడో మూడున్నర దశాబ్దాల క్రిందటే స్టార్ట్ అయ్యింది. 1989లోనే గుంటూరు జిల్లా రేపల్లె నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత రెండు ఎన్నికల్లోనూ రేపల్లెలో ఆయన ఓడిపోయారు. రెండు వరుస ఓటముల తర్వాత ఆయనకు 2004 ఎన్నికల్లో సీటు రాలేదు. అయితే 1989 నుంచి కూడా అంబటి రాంబాబు వైఎస్ టీంలో గుంటూరు జిల్లా నుంచి కీలక నేతగా ఉండేవారు. అదే ఆయన రాజకీయ జీవితానికి ఎప్పుడూ శ్రీరామరక్షగా నిలిచింది. ఈ క్రమంలోనే 2004లో పార్టీ అధికారంలోకి వచ్చాక వైఎస్ అంబటి రాంబాబుకి కీలకమైన ఏపీఐఐసీ చైర్మన్ పదవి కట్టబెట్టారు. అంబటి రాంబాబుకి ప్రజాబలంలో పట్టుందా ? లేదా ? అన్నది పక్కన పెడితే ఆయన బలమైన వాగ్దాటి ఆయనకు ఎప్పుడూ ప్లస్ అవుతోంది.వైఎస్ మరణాంతరం అంబటి రాంబాబుకి మళ్లీ వైఎస్ జగన్ రాజకీయంగా లైఫ్ ఇచ్చారనే చెప్పాలి. 2014 ఎన్నికల్లో ఎంతో పోటీ ఉన్నా సత్తెనపల్లి సీటును ఆయనకే కేటాయించారు. ఆ ఎన్నికల్లో అంబటి రాంబాబు దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఇక గత ఎన్నికల్లో సత్తెనపల్లి సీటు అంబటి రాంబాబుకి వస్తుందా ? రాదా ? అన్న సందేహాలు చివరి వరకు ఉన్నా చివర్లో అంబటి మరోసారి పోటీ చేసి కోడెలపై ఘనవిజయంతో రివేంజ్ తీర్చుకున్నారు. అప్పుడెప్పుడో 1989 తర్వాత 30 సంవత్సరాలకు మళ్లీ జగన్ దయతో అంబటి రాంబాబు అసెంబ్లీ మెట్లు ఎక్కారు. అయితే తన సీనియార్టీ నేపథ్యంలో ఖచ్చితంగా మంత్రి పదవి వస్తుందనే ఆయన ఆశలు పెట్టుకున్నా అవి నెరవేరలేదు.త్వరలో కేబినెట్ ప్రక్షాళన ఉండడంతో అంబటి రాంబాబు మళ్లీ మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నట్టే కనిపిస్తోంది. అంబటి ఎంత సీనియర్ అయినా.. పార్టీ కోసం ఎంత వాయిస్ వినిపిస్తున్నా ఇప్పటి వరకు అయితే పెద్దగా పట్టించుకున్న పరిస్థితి కనపడడం లేదు. కేబినెట్లో ఇప్పటికే నలుగురు కాపు నేతలు మంత్రులుగా ఉన్నారు. నాలుగైదు నెలల్లో వీరిలో ఎవరు అవుట్ అవుతారు ? ఇదే వర్గం నుంచి ఎవరు ? కేబినెట్లోకి ఇన్ అవుతారు ? అంబటి రాంబాబుకి అటు కుల సమీకరణలతో పాటు.. ఇటు జిల్లా సమీకరణల్లో చోటు దక్కుతుందా ? అన్నది చూడాలి. అయితే అంబటి మాత్రం ఎమ్మెల్యేగా ఇదే తనకు చివరి ఛాన్స్ అని.. ఇక మంత్రి పదవి కూడా వస్తే గిస్తే ఇప్పుడే రావాలని పట్టుదలతో తన ప్రయత్నాలు చేస్తున్నారు. మరి జగన్ కరుణ అంబటి రాంబాబుపై ఎంత వరకు ఉంటుందో ? చూడాలి.

# ఆయాలకు అందని జీతాలు

నెల్లూరు, జూన్ 11, (న్యూస్ పల్స్)ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది (ఆయా)కి ఏడాదికి పైగా వేతనాలు అందడం లేదు. ఇతర పనులు కూడా లేకపోవడంతో కరోనా సమయంలో ఆయాలు ఆర్థికంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలల మరుగుదొడ్ల నిర్వహణ నిధుల పేరుతో అమ్మఒడి లబ్ధిదారుల నుంచి రూ.1000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పథకం విడుదల చేసిన రోజే మినహాయించుకుంది. మరుగుదొడ్ల నిర్వహణ కోసం జాయింట్ బ్యాంకు ఖాతాలను కూడా పాఠశాలలతో పాఠశాల విద్యాశాఖ తెరిపించింది. ఈ ఖాతాలో నగదు జమ చేస్తామని విద్యాశాఖ వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య 300లోపు ఉన్న పాఠశాల ఒక ఆయాను, 301?600లోపు ఉంటే ఇద్దరిని, 600?900లోపు ఉంటే ముగ్గురిని, 1200లోపు ఉంటే నలుగురు చొప్పున ఆయాలను నియమించుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 వేల మంది ఆయాలు పాఠశాలల్లో పనిచేస్తున్నారు. గౌరవ భృతి పేరుతో వీరికి రూ.6 వేలు చొప్పున 10 నెలలు, రూ.3 వేలు చొప్పున 2 నెలలు వేతనాలు చెల్లించాలని విద్యాశాఖ నిర్ణయించింది. అమ్మఒడి పథకం లబ్ధిదారుల ఖాతాల నుంచి జనవరి 9నే రూ.1000 మినహాయించుకున్నా నగదు ఇప్పటి వరకు మరుగుదొడ్ల నిర్వహణ ఖాతాల్లో జమ కాలేదు. గతేడాది జులై నుంచి వీరికి వేతనాలు అందని దుస్థితి నెలకొంది. నెలల తరబడి ఆగిపోవడంతో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే ఆయాలకు ఆర్థికంగా సహాయం చేస్తున్నారు. ఆయాలకు వేతనాలు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లినా అధికారులు ఇంతవరకు స్పందించలేదు. విద్యార్థుల నుంచి మినహాయించిన నగదునే ఆయాలకు ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటని ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖను ప్రశ్నిస్తున్నాయి. 2020 జులై నుంచి వీరికి గౌరవ భృతి చెల్లించలేదని ఎపి ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జివి నారాయణ రెడ్డి తెలిపారు. కరోనా కష్టకాలంలో ఆయాలకు వెంటనే గౌరవ భృతి చెల్లింపులు జరిపేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వాచ్‌మెన్లకు కూడా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. వీరికి కూడా నెలకు రూ.3,500 చొప్పున విద్యాశాఖ చెల్లించాల్సి ఉంది. సుమారు ఏడాది నుంచి వీరికి వేతనాలు అందడం లేదు.

## తిరుచానూరు అమ్మవారిని దర్శించు కున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

తిరుపతి జూన్ 11 శుక్రవారం మధ్యాహ్నం తిరుచానూరు శ్రీ పద్మా వతి అమ్మవారి దర్శ నార్థం ఆలయ మహా ద్వారం వద్ద కు చేరు కున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్.ఎన్.వి.రమణ దంపతులకు తిరు పతి,తిరుమల దేవ స్థానం ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, చంద్రగిరి శాసన సభ్య లు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, టిటిడి జేఈఓ సదా భార్గవి, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి,టిటిడి ఆలయ డిప్యూటీ ఈవో కస్తూరిబాయి,ఏఈఓప్రభాకర్ రెడ్డి లు పుష్ప గుచ్ఛా లతో స్వాగతం పలకగా వేద పండితులు పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికారు.. అమ్మవారి దర్శనానంతరం వేదఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనా లతో తీర్థప్రసాదాలు అంద జేశారు.చీఫ్ జస్టిస్ వెంట ఏపీ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె. లలిత కుమారి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర బాబు, తిరుపతి అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు, ప్రోటోకాల్ మేజిస్ట్రేట్ పవన్ కుమార్ లతోతిరుపతి అర్బన్ అడిషనల్ ఎస్.పి సుప్రజ వీరి వెంట పాల్గొన్నారు.

# లింక్ కోసం క్యూలు...

ఏలూరు, జూన్ 11, (న్యూస్ పల్స్)పుట్టుక, మరణ ధృవీకరణ పత్రాల మంజూరులో జాప్యం లబ్ధిదారుల పాలిట శాపంగా మారుతోంది. దరఖాస్తుల విచారణ పేరుతో అధికారయంత్రాంగం చేస్తున్న జాప్యం కొంత కారణంగా పేర్కొనవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో అవసరమైన సర్టిఫికెట్లను సకాలంలో పొందలేకపోతున్నారు. దీంతో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందలేక పోతున్నారు. సంక్షేమ పథకాలతో పాటు ఇతరత్రా లబ్ధి పొందాలంటే ఆయా సర్టిఫికెట్లు తప్పని సరిగా జతపరచాల్సి ఉంటుంది. ఆలస్యంగానైనా కూడా బర్త్ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. 2014 నుంచి 2021 జూన్1 వరకు బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం సుమారు 15లక్షలకు పైగా ప్రభుత్వానికి వినతులు అందాయి. సంక్షేమ పథకాల్లో లబ్ది పొందేందుకు వయస్సు ధృవీకరణ తప్పనిసరి. వాస్తవ వయస్సుకు ఆధార్‌లో నమోదైన తేదీలకు సరిపోక పోవడంతో ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలంటే బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి. పాఠశాలల్లో పిల్లలను చేర్చే సమయంలో కచ్చితంగా డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కావాలని పాఠశాల యాజమాన్యాలు కోరుతుండటంతో ఆలస్యంగా సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2014 జూన్2 నుంచి 2021 మే31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 12,22,291 దరఖాస్తులు పుట్టినరోజు సర్టిఫికెట్లు మంజూరు చేయాలంటూ రెవెన్యూ కార్యాలయాలకు దరఖాస్తులు అందాయి. ఇందులో 9,36,116 మంజూరు చేయగా, 2,73,283 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. ఇది ఇలా ఉంటే మరణ ధృవీకరణ సర్టిఫికెట్ల కోసం ఆలస్యంగా దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. బీమా సౌకర్యం పొందాలన్నా, కుటుంబ యజమాని మరణించిన సమయంలో వారసులకు ప్రాపర్టీ సర్టిఫికెట్‌తో పాటు లీగల్ హైర్ సర్టిఫికెట్ తప్పనిరి.

2014 జూన్1నుంచి 2021 మే 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 2,10,635 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 95,559 సర్టిఫికెట్లు మంజూరు చేయగా 1,08,433 వివిధ కారణాలతో అధికారులు తిరస్కరించారు. మరణ ధృవీకరణ సర్టిఫికెట్ల కోసం అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా నుంచి 27,893 మంది ఉండగా రెండో స్థానంలో 24,755 దరకాస్తులతో చిత్తూరు జిల్లా రెండో స్దానంలో ఉంది. డెత్ సర్టిఫికెట్లు దరఖాస్తులు తిరస్కరణకు గురవడానికి ముఖ్యంగా చనిపోయిన తేదీ, ప్రదేశం దరఖాస్తులో పేర్కొన్న ప్రాంతం కాకుండా ఇతర ప్రాంతాల్లో చనిపోవడం, దరఖాస్తు చేసుకున్న నగరంలో రికార్డులు సరిపోకపోవడం, న్యాయపరమైన సమస్యలను కారణంగా అధికారులు పేర్కొంటున్నారు.

# నకిలీ విత్తనాలతో రైతులకు తప్పని తిప్పలు

**- ప్రతి సంవత్సరం ఇదే తంతు**

**అధికారులు విత్తన కంపెనీలతో కుమ్మక్క అయ్యారా ?**

**- బిజెపి రైతు నాయకులు వై వి సుబ్బారావు**

గుంటూరు ఖరీఫ్ ప్రారంభం కావడంతో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో నకిలీ పత్తి విత్తనాలు, మిరప విత్తనాలు దందా జోరుగా కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం ప్రారంభంలోనే ఈ నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయశాఖ విఫలం కావడం, రైతుకు సరైననాణ్యతగల విత్తనం దొరకకపివడం, దొరికినా అవి నకిలీలు కావడంతో రుతు నష్టపోవడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం వ్యవసాయ శాఖ ఈ సీజన్లో ముందు నకిలీ విత్తనాలు పట్టుకోవడం, కేసులు పెట్టడం పరిపాటిగానే ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు వై వి సుబ్బారావు ఎద్దేవా చేశారు. ప్రతి సంవత్సరం కూడా రైతులకు ఈ నకిలీ విత్తనాలతో పాటు నాణ్యత లోపించిన పురుగుమందులు తెగుళ్లు మందులు గడ్డి ముందు లతో తిప్పలు తప్పడం లేదని సుబ్బారావు ఆవేదన చెందారు. అధికారులు కు సరైన ప్రణాళిక లోపించిన కారణంగా నకిలీ కంపెనీలు రెచ్చిపోతున్నాయా, లేక అధికారులు మాఫీయు నకిలీ కంపెనీలు ఇద్దరు కుమ్మక్కు అయ్యి రైతులను నట్టేట ముంచుతున్నారా అని అన్నారు. వ్యవసాయ శాఖకు ప్రతి గ్రామంలో ఆయా శాఖలకు సంబంధించిన క్షేత్రస్థాయిలోఉద్యోగులు ఉన్నారని, ఇంతటి నెట్వర్కు ఉంచుకొని కూడా రైతులకు సరైననాణ్యమైన విత్తనాలు కానీ, రసాయనిక మందులు గానీ, ఎరువులు కానీ, సరైన గిట్టుబాటు ధరలు గానీ అందించలేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని సుబ్బారావు ఆవేదన చెందారు. ఈ వ్యవసాయ అధికారులు తలుచుకుంటే ఒక్క నకిలీ విత్తనం కూడా రైతుకు చేరే అవకాశం లేదని, ఇలా జరుగుతుంది అంటే అధికారుల వైఫల్యమే కారణం అన్నారు. అధికారులు ప్రతి సంవత్సరం జరిగే ఈ నకిలీ తంతును ఎందుకు అరికట్టలేకపోతున్నారు అనేదే పెద్ద సమస్యగా తయారయిందని, రైతులు కట్టే పన్నులతో వ్యవసాయ అధికారులు నెలకు లక్షల్లో జీతాలు తీసుకుంటూ రైతులకు సరైన సేవ చేయలేక పోతున్నారన్నారు. ఇలాంటప్పుడు రైతులకు వ్యవసాయ శాఖ అవసరం లేదని, వ్యవసాయాధికారులకు ప్రభుత్వం ఇచ్చే జీతాలతో ప్రతి రైతుకు ఉచిత బీమా మరియు రైతులకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహకారం అందించి రైతును ఉత్తమ రైతుగా చేయవచ్చన్నారు. ఏ విపత్తు వచ్చినా ముందుగా నష్టపోయేది ప్రప్రథమంగా రైతు అని తెలిపారు. ప్రకృతి సహకరించి పంటలు బాగా పండినా, గిట్టుబాటు ధర సరిగా లేక, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు సరిగా ఏర్పాటు చేయకపోవడం వల్ల ఒకవేళ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన కానీ, సరైన సౌకర్యాలు లేకపోవడంతో పంటను రైతులు సకాలంలో అమ్ముకోలేక నష్టపోతున్నారని సుబ్బారావు ఆవేదన చెందారు. ఇప్పటికైనా స్పందించి కళ్ళు తెరిచి ఈ నకిలీ విత్తనాలు మరియు నాణ్యత లోపించినవిత్తనాలు, రసాయనిక, తెగుళ్ల మందులు మరియు నకిలీ గడ్డి మందులను పూర్తిగా అరికట్టాలని అధికారులకు బిజెపి రాష్ట్ర నాయకులు వై వి సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

# లోకసంక్షేమం కోసం యుద్ధకాండ పారాయణం ప్రారంభం

తిరుమల, జూన్ 11 లోక సంక్షేమం కోసం, కరోనా వ్యాధిని అరికట్టాలని శ్రీవారిని ప్రార్థిస్తూ యుద్ధకాండ పారాయణము తిరుమలలోని వసంత మండపంలో శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. ఈ దీక్ష జూలై 10వ తేదీ వరకు జరుగనుంది. శరణాగతి మహామంత్రం ప్రకారం మొదటి రోజు " స " అనే అక్షరానికి ఉన్న బీజాక్షరాల ప్రకారం యుద్ధకాండలోని 1 నుండి 7వ సర్గ వరకు ఉన్న 272 శ్లోకాలు, బాలకాండ, యోగవాశిష్ఠంలోని విషూచిక మహామంత్రంలోని 100 శ్లోకాలు కలిపి మొత్తం 372 శ్లోకాలు పారాయణం చేశారు. ఇందులో భాగంగా మొదట సంకల్పంతో ప్రారంభించి శ్రీరామ ప్రార్థన, శ్రీ ఆంజనేయ ప్రార్థన, శ్రీ వాల్మీకి ప్రార్థన చేశారు. ఆ తరువాత 16 మంది ఉపాసకులు శ్లోక పారాయణం చేశారు. శనివారంనాడు 8వ సర్గలోని 24 శ్లోకాలను పారాయణం చేయనున్నారు. ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ ఆచార్య కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని మాట్లాడుతూ సీతా సమేతుడైన శ్రీరామచంద్రమూర్తి, ఆంజనేయస్వామివారి అనుగ్రహంతో ప్రపంచంలోని మానవులు ధర్మాని ఆచరిస్తూ, సకల శుభాలను పొందాలని ఆకాంక్షిస్తూ 30 రోజుల పాటు యుద్ధకాండ పారాయణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో రాములవారు వానర సైన్యంతో రావణుని లంకానగరం చేరుకుని రాక్షస వీరులను సంహరించినట్లు, ఈ పారాయణం వలన స్వామివారు కరోనా మహమ్మరిని సంహరించి ప్రపంచంలోని మానవులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తారన్నారు. యుద్ధకాండలో 131

**వసంత మండపంలో 30 రోజుల పాటు పారాయణం**

సర్గల లోని 5783 శ్లోకాలను 30 రోజుల పాటు వేద శాస్త్ర పండితులు అత్యంత దీక్షా శ్రద్ధలతో పారాయణం చేయనున్నారని తెలిపారు. వసంత మండపంలో శ్లోక పారాయణంతోపాటు ధర్మగిరి వేద పాఠశాలలో మరో 16 మంది ఉపాసకులు 30 రోజుల పాటు జప - తర్పణ - హోమ కార్యక్రమాలు నిర్వహిస్తారని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల కోసం ప్రతిరోజూ ఉదయం 8.30 గంటల నుండి ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తారన్నారు. భక్తులు ఈ పరాయణంలోని శ్లోకాలను వీక్షించిన, పఠించిన, శ్రవణం చేసిన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. శ్రీవారి సన్నిధిలోని వసంత మండపంలో " సకృదేవ ప్రపన్నాయత వాస్మీతి చయాచతే అభయం సర్వభూతేభ్యః దదామ్యే తద్వ్రతం మమ " మహామంత్రంలో 32 అక్షరాలు ఉన్నాయి. ఒక్కొక్క అక్షరానికి బీజాక్షరాలు ఉన్నాయి. వీటిని కటపయాది వర్గం చేత 30 రోజులుగా పరిగణించి నిర్దిష్టమైన సంఖ్యలో శ్లోకాలు పారాయణం చేయుడం జరుగుతుంది.

# 14న బీజేపీ గూటికి ఈటల



కరీంనగర్, జూన్ 11, (న్యూస్ పల్స్)మాజీ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీలో చేరడానికి ముహుర్తం ఖరారయ్యింది. ఈ నెల 14న ఆయన కాషాయ కండువా కప్పుకొనున్నారు. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో ఈటల బీజేపీలో చేరనున్నారు. ఈటలపై భూ కబ్జా ఆరోపణలతో తెలంగాణ రాజకీయాలు వెడేక్కాయి. కావాలనే కక్ష్య కట్టి కేసీఆర్ ఇదంతా నడిపిస్తున్నారని ఈటల ఆరోపించారు. పార్టీలో అవమానాలు తప్ప ఆత్మీతయత లేదని వాపోయారు. ఈ క్రమంలో ఈటల రాజేందర్ టీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. ఆ తర్వాత ఈటల సొంతంగా పార్టీ పెడతారని.. లేదంటే బీజేపీలో చేరతారనే ఊహాగానాలు వినిపించాయి. పార్టీకి గుడ్‌బై చెప్పిన తర్వాత ఈటల తన సన్నిహితులతో తదుపరి కార్యచరణపై చర్చించారు. అందరి అభిప్రాయాలు తెలుసుకుని.. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఈటల బీజేపీ గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ఆయన ఎమ్మెల్యే పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈటల రాజీనామా నేపథ్యంలో హుజురాబాద్‌లో ఉప ఎన్నిక జరగనుంది. కోవిడ్ ఉధృతి తగ్గిన తర్వాత త్వరలోనే ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఈటలను రాజకీయంగా ఒంటరిని చేసే వ్యూహాన్ని టీఆర్ఎస్ అమలు చేస్తోంది. అక్కడ బీజేపీకి గల బలంపై నాయకులు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి నోటా కన్నా తక్కువగా 2 వేలలోపు ఓట్లు పోలు కాగా, ఎంపీ ఎన్నికల్లో మోదీ హవాలో కరీంనగర్‌ను గెలుచుకున్న బీజేపీ హుజూరాబాద్‌లో మాత్రం మూడోస్థానంలో నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. హుజూరాబాద్‌లో బీజేపీకి ఈటలతో బలం పెరుగుతుందే తప్ప బీజేపీ వల్ల ఈటలకు ఉపయోగం లేదని నిర్ధారణకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఈటల ఇమేజ్‌ను దెబ్బకొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై టీఆర్ఎస్ నాయకులు చర్చించారు.

## పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని కాంగ్రెస్ నిరసన

ఏలూరు ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డు జంగారెడ్డిగూడెం- బుట్టాయిగూడెం బైపాస్ జంక్షన్ హెచ్ పి పెట్రోల్ బంకు దగ్గర పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి గురునాధరావు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి ప్రభుత్వం పెట్రోలు డీజిల్ ధరలు వంద రూపాయలు పైబడి పెంచాయి , ఒకే నెలలో 20 సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచటం దారుణమని అన్నారుజ ప్రస్తుతం ఈ కోవిడ్ టైంలో వ్యాపారాలు లేక, వ్యవసాయ పనులు లేక, సరైన పనులు లేక ప్రజలు దుర్భరమైన పరిస్థితుల్లో ఉండగాఅందరూ సాయపడాలని, సహాయం చేయాలని కోరుకుంటున్నాం.

# మంత్రిగారూ...... చెక్ పవర్ ఎప్పుడు ఇస్తారు ?

**సర్పంచులను అవమానిస్తున్నారు**

**ఒక వైపు కరోనా, మరో వైపు పారిశుధ్యం,చీకటిలో గ్రామాలు**

**సర్పంచులసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రా చారి ప్రశ్న**

కర్నూలుగ్రామ పంచాయతీ లకు ఎన్నికలు జరిగి మూడు నెలలు పూర్తయినా ప్రభుత్వం సర్పంచులకు పూర్తిస్థాయి పాలనకై చెక్ పవర్ నేటివరకు బదలాయించడంలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలచేత నేరుగా ఎన్నిక కాబడ్డ సర్పంచులను అనుమానిస్తూ, అవమానానికి గురిచేస్తుందని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నికలు జరిగి నూతనపాలక వర్గాల ప్రజాపాలన మొదలైందన్న పరిస్థితులు కనిపించడం లేదని అన్నారు. ఇంకా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నామా? అన్న సందేహం కలుగుతుందని, ఇదిముమ్మాటికి పంచాయతీ రాజ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పాలనా వైఫల్యంగా భావించాలని వీరభద్రా చారి అభి ప్రాయపడ్డారు. గ్రామ పంచాయతీ లలో నిధుల ఖర్చుకు అవకాశంలేకుండా ట్రెజరీ ఆంక్షలు పెట్టి, నిరంతరం పారిశుధ్యం కోసం ఈ నెల ఎనిమిది నుండి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం విడ్డురంగా ఉన్నదన్నారు. ఇప్పటికే సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వ, మరియు పంచాయతీ నిధులు పై ఆధారపడకుండా స్వంత నిధులతో తర్వాత డ్రా చేసుకోవచ్చన్న నమ్మకంతో లక్షల రూపాయలు ప్రజలశోకర్యంకోసం, అధికారులు చెప్పారన్న పరిస్థితుల్లో ఖర్చు చేశారని అన్నారు. అవి ఎలా రాబట్టుకోవాలో కూడా అధికారులనుండి సమాధానం లేక సతమతమవుతున్నారని అన్నారు. పంచాయతీ ల ప్రతిష్ట, సర్పంచ్ మరియు పాలక వర్గాల గౌరవాన్ని తద్వారా మెరుగైన పాలన గ్రామస్థాయిలో జరగడానికి ప్రభుత్వం వెంటనే చెక్ పవర్ సర్పంచ్ కు బదలాయించేవిధంగా మంత్రి పెద్దిరెడ్డి అధికారులను ఆదేశించాలని కోరారు. ఒకవైపు కరోనా, పారిశుధ్యం, మరోవైపు వేసవి మంచినీటిఎద్దడి, వీధిదీపాల మరమ్మతులులేక అంధకారంలో వీధులు లాంటి అనేకసమస్యలతో గ్రామాలు నిధులులేక, ఉన్ననిధులు వినియోగించుకోలేక నూతన ఉత్సాహంతో పదవీ భాధ్యతలు చేపట్టిన పాలక వర్గాల కు నిరుత్సాహం మిగులుతుందన్నారు.తక్షణమే తగు చర్యలద్వారా పంచాయతీ రాజ్ మంత్రి సమస్యను పరి ష్కరించాలని వీరభద్రాచారి విజ్ఞప్తి చేశారు.

# శ్రీవారి ఆశీస్సులతో తన జీవితంలో ఎన్నో అద్భుతాలు

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ**

తిరుమల జూన్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ చెప్పారు. సీజేఐ ఎన్వీ రమణ శుక్రవారం ఉదయం సతీసమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వాదం అనంతరం మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతో తన జీవితంలో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. న్యాయ వ్యవస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తానని తెలిపారు.సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తిరుమలకు వచ్చిన జస్టిస్ ఎన్వీ రమణ.. ఇవాళ ఉదయం సతీసమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద జస్టిస్ రమణకు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో జవహర్ రెడ్డి స్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఇతర అర్చకులు ఎన్వీ రమణ దంపతులకు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో చీఫ్ జస్టిస్‌కు పండితులు వేద ఆశీర్వాదం అందించగా, టీటీడీ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు. తరువాత శ్రీ బేడీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.

# మైనారిటీల అభివృద్ధికి విశేష కృషి

**ప్రత్యేక కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్**

అమరావతి జూన్ 11 ;ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. ఇటీవలి వరకు కృష్ణా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన ఇంతియాజ్ ప్రభుత్వ పరిపాలనాపరమైన బదిలీలలో భాగంగా మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమితులయ్యారు. శుక్రవారం సచివాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టి ఆశాఖ ఉన్నతాధికారులతో ప్రాథమికంగా సమావేశం అయ్యారు. శాఖకు సంబంధించిన విభిన్న అంశాలను అధికారులు ప్రత్యేక కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా ఇంతియజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధన్యతల మేరకు అధికారులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తుందని, అవి క్షేత్ర స్దాయికి చేరేలా అధికారులు శ్రద్ద వహించాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇంతియాజ్ ను ముస్లిం మత పెద్దలు సన్మానించారు. మైనారీలు ఎదుర్కుంటున్న పలు అంశాలను ప్రత్యేక కార్యదర్శి దృష్టికి తీసుకురాగా, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# పెంచిన పెట్రోల్ ,డీజిల్ ధరలను తగ్గించాలి

**కాంగ్రెస్ పార్టీ డిమాండ్**

డోన్ పెంచిన పెట్రోల్, డీజల్ ధరలను తగ్గించాలి అని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందిస్థానిక డోన్ పట్టణంలో శుక్రవారం ఉదయం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ.మరియు .ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజ నాథ్ గారు ఆదేశాల మేరకు, నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ గారి పిలుపుమేరకు పార్లమెంట్ డిసిసి ప్రధాన కార్యదర్శి జి.మద్దులేటి ,కార్యదర్శి యు.జనార్దన్ ల ఆధ్వర్యములో డోన్ పట్టణం లోని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపములో ఉన్న పెట్రోల్ బంక్ దగ్గర నిరసన కార్యక్రమం చేయడమైనది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2014లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బ్యారెల్ క్రూడ్ ఆయిల్ రేటు 107 డాలర్లు ఉండగా లీటర్ పెట్రోలు 67 రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఈనాడు బిజెపి ప్రభుత్వంలో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ 37 డాలర్లు ఉండగా దాదాపుగా 103 రూపాయలు లీటర్ పెట్రోల్ ధరలు పెంచడం చాలా దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. కావున యావత్ భారతదేశం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీ గారి నేతృత్వం ఈ దేశంలో ఉండాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని,బడుగు బలహీన వర్గాలు సుఖశాంతులతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.. సంవత్సరన్నర కాలంగా కరోనా వైరస్ విలయ తాండవం చేస్తూ ఉంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం సంవత్సరంలో ప్రతి నెల పెట్రోల్ డీజిల్ పై ధరలు పెంచి ప్రజల నెత్తిన గుదిబండ పడేస్తోంది.

# మరో కృష్ణపట్నంగా మార్మోగుతున్న ముసునూరు

కర్నూల్ నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలో వున్న కృష్ణపట్నం లో ఆనందయ్య వెలసినట్లే - అదే జిల్లాలో కావలి నియోజకవర్గంలోని ముసునూరు లోనూ ఆనందయ్య లాంటి వైద్యుడు వెలిసాడు.ఇక్కడ పెరుగుతున్న జనం రద్దీని చూస్తుంటే - ముసునూరు గ్రామం కూడా త్వరలో మరో కృష్ణపట్నంగా మారబోతుందనిపిస్తుంది. సహజంగా ఏ ఫార్మా కంపెనీ అయినా కనిపెట్టిన మందుకు సంబంధించిన ఫార్ములా గోప్యంగా వుంచడం జరుగుతుంది.కృష్ణపట్నంలో ఆనందయ్య తయారు చేసిన కరోన నివారణ మందు ఫార్ములాను మాత్రం విచారణకు నియమించిన జిల్లా అధికారుల కమిటీ బట్టబయలు చేసింది.దాంతో ఆనందయ్య తన మందులో ఏమేమి వాడుతాడన్నది ప్రపంచానికి తెలిసిపోయింది.ప్రభుత్వానికి సంబంధించిన ఆయుష్ ఆనందయ్య మందుకు ఆయుర్వేద మందు అన్న గుర్తింపును ఇవ్వకున్నా - ఆనందయ్య మందు ఎలాంటి దుష్ప్రభావాలు చూపదన్న సర్టిఫికెట్ మాత్రం ఇచ్చింది.ఆ ప్రకటన వెలువడిన వెంటనే దేశవ్యాప్తంగా పలుచోట్ల ఆనందయ్యలు తయారై ఈ మందు తయారుచేసేందుకు ఉపక్రమించారు.ఈ ఫార్ములా టైప్ మందునే తయారుచేయడానికి పూనుకున్నారు.కేంద్ర ప్రభుత్వం కరోన మహమ్మారి బారిన పడకుండా ప్రజల్ని కాపాడే ప్రక్రియలో భాగమైన టీకాల పంపిణీ కార్యక్రమం బాగా జాప్యం అవుతుండడంతో - కోట్లాదిమంది ప్రజలు ఆనందయ్య లాంటి నాటువైద్యులు తయారుచేసే మందు వేసుకొని ఉపశమనం పొందేందుకు ఎగబడుతున్నారు.ఇదిలావుంటే ఆనందయ్య మందు ఇక ప్రత్యక్షంగా కృష్ణపట్నం లో దొరికే పరిస్థితి లేకుండా పోయింది. సామాన్యులకు ఆనందయ్య మందు ఇప్పుడు అందని ద్రాక్ష సామెత అయ్యింది. కృష్ణపట్నంలో 144 సెక్షన్ అమలులో వుంది. ఆనందయ్య కూడా అందుబాటులో లేకుండా పోయాడు.దేవుడి దర్శనం అయినా దొరుకుతుంది గానీ - ఆనందయ్య దర్శనం మాత్రం దొరికే పరిస్థితి లేదు.ఆయన చుట్టూ 10 మంది ఏఆర్ కానిస్టేబుళ్లను బందోబస్తుగా ప్రభుత్వం ఏర్పాటుచేసింది.కృష్ణపట్నంలో సీవీఆర్ అకాడమీ ( చింతా విశ్వేశ్వరరావు అకాడమీ )లోవున్న " కృష్ణపట్నం సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అకాడమీ "లో ఇప్పుడు ఆనందయ్య మందు తయారవుతుంది.ఆ మందు తయారీ అంతా పూర్తిగా అధికారపార్టీ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుంది.ఇటీవల చంద్రగిరి.సర్వేపల్లి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు తమ నియోజకవర్గాల పరిధిలో కొందరికి ఆనందయ్య తయారుచేసిన మందు పంపిణీ చేయడమే అందుకు ప్రత్యక్ష నిదర్శనం . ప్రస్తుతం ఆనందయ్య గాని, ఆనందయ్య మందుగాని సాధారణ ప్రజలకు అందుబాటులో లేదు.దీంతో ఇప్పుడు ప్రజలు ఆనందయ్య మందు లాంటి మందు ఎక్కడ దొరికితే అక్కడ తీసుకొని తమ ప్రాణాలు కాపాడుకొనేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు .ముసునూరులో....కావలి నియోజకవర్గ పరిధిలో వున్న ముసునూరు గ్రామంలోని ఒక తోటలో ఆనందయ్య మందు తరహాలోనే నాటు మందును జెట్టి భాస్కరరెడ్డి తయారుచేసి ప్రజలకు ఉచితంగా పంపిణీచేస్తున్నాడు . కొద్ది రోజుల క్రితమే అక్కడ ఈ మందు తయారీ ప్రారంభం అయినా - ఈ తయారీవిషయం ఆనోటా ఈనోటాపడి పొరుగు రాష్ట్రాలకు కూడా ఎగబాకడంతో జనం రద్దీ పెరిగిపోయింది . గురువారం ఉదయం స్వతంత్ర ప్రభ జెట్టి భాస్కరరెడ్డి మందు తయారుచేసే తోట ప్రాంగణానికి వెళ్ళింది . స్వతంత్ర ప్రభ ప్రతినిధితో తయారీదారుడు

**ఆనందయ్య మందు లాంటి మందే**
**ముసునూరులో ఉచితంగా పంపిణీ !**
**కర్ణాటక , చెన్నై , తెలంగాణలనుండి కూడా**
**తరలివస్తున్న జనం !**
**నామందు ఇమ్యూనిటీ పెంచుతుందంటున్న**
**తయారీదారుడు**

భాస్కరరెడ్డి మాట్లాడాడు.తాను తయారుచేసే మందు మనిషిలో ఇమ్యూనిటీని పెంచుతుందన్నారు . కరోన సోకిన వారు తన మందు వాడితే శరీరంలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని , తద్వారా కరోన వైరస్ అరికట్టబడుతుందన్నారు.ఆనందయ్య మందు తరహాలోనే వన మూలికలు,ఆకులు తయారీకి వాడే ముడి పదార్థాలు అక్కడ గుట్టలు గుట్టలుగా కనిపించాయి.మందు తయారుచేసేది తానేనని భాస్కరరెడ్డి తెలిపాడు.ఎవరైనా దాతల ప్రోత్సాహంతో తయారుచేసున్నారా ? అని ప్రశ్నిస్తే ... అలాంటిదేమీ లేదన్నాడు.తన స్వంత డబ్బుతోనే మందు తయారుచేసి ఉచితంగా ప్రజలకు పంపిణీ చేస్తున్నానన్నాడు .జెట్టి శేషారెడ్డి కొద్ది రోజులు కృష్ణపట్నంలో వుండి అక్కడ ఆనందయ్య మందు తయారుచేసే విధానాన్ని తెలుసుకొని వచ్చినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఈ కరోన క్లిష్టసమయంలో ప్రాణాలకు ప్రమాదం లేని నాటు మందు తయారుచేస్తున్న ఆనందయ్య ,షమీ, జెట్టి శేషారెడ్డి లాంటి నాటు మందు తయారీదార్లను ప్రభుత్వం ప్రోత్సహించాలి.కార్పొరేట్ వైద్యశాలల్లో లక్షలు చెల్లించుకోలేక విలవిలలాడుతున్న జనంలో ఆనందయ్య మందు ఒక నమ్మకాన్ని ఆవిష్కరించింది . కాబట్టి ప్రస్తుత పరిస్థితిలో అధికారులు కూడా సామాన్య ప్రజలకోసం - నాటుమందు తయారుచేసి ఉచితంగా పంపిణీ చేస్తున్న ఇలాంటి నాటు వైద్యులపై కొరడాలు ఝుళిపించకుండా తగు సహకారాలు అందించాలి.

## అగ్రిగోల్డ్ డిపాజిటర్ల కుంభకోణంపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్: అగ్రిగోల్డ్ డిపాజిటర్ల కుంభకోణంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ అగ్రిగోల్డ్ డిపాజిటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆండాళ్ రమేష్ బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ విచారణ జరిగింది. అగ్రిగోల్డ్ కంపెనీ చేసిన ప్రతిపాదనకు జస్టిస్ ఎంఎస్ రామచందర్‌రావు, జస్టిస్ అమర్‌నాథ్ గౌడ్ బెంచ్ తీవ్రంగా స్పందించింది. అగ్రిగోల్డ్ కంపెనీ ప్రతిపాదనకు అంగీకరిస్తే మరో ఇరవై ఏళ్లు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని హైకోర్టు తెలిపింది. అగ్రిగోల్డ్ కంపెనీ చేసిన సవరించిన ప్రతిపాదనలపై సమాధానం ఇవ్వాలని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులు ఎక్కువగా ఆంధ్రాలో ఉన్నందున ఆ రాష్ట్ర హైకోర్టుకు ఏపీ విభజన చట్టం ప్రకారం బదిలీ చేసే విషయాన్ని న్యాయస్థానం పరిశీలిస్తోంది. బినామీ ద్వారా మిడ్జిల్‌లో అగ్రిగోల్డ్ యాజమాన్యం భూములు కొన్నది. దీనికి సంబంధించి తెలంగాణ సీఐడీ ఎస్పీ అఫిడవిట్ దాఖలు చేశారు. మిడ్జిల్‌లో 15.18 కోట్లు పెట్టి 150 ఎకరాలు ఓ వ్యక్తి కొనుగోలు చేశాడు.

# వర్షాకాలంలో ఈ వ్యాధుల నుండి జాగ్రత్తలు తీసుకోవాలి







మరో వర్షాకాలం వచ్చింది. ఈ విషయంలో ఆరోగ్యం విషయానికి వస్తే చాలా శ్రద్ధ అవసరం. ఎందుకంటే రుతుపవనాలు కూడా వ్యాధులు పెరుగుతున్న సమయం. వర్షాకాలంలో, మన రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది, ఇది అనేక నీటి వ్యాధులకు దారితీస్తుంది. అయినప్పటికీ, వర్షాకాలంలో మన శరీరాలు ఎందుకు బలహీనపడతాయో లేదా మనం ఎలా సురక్షితంగా ఉండగలమో మనమందరం తెలుసుకోవాలి. వర్షాకాలంలో కొన్ని వ్యాధులు ఎక్కువగా కనిపిస్తాయి. ఈ వ్యాసంలో మీరు ఈ వ్యాధుల గురించి మరియు వాటిని నివారించడానికి కొన్ని నివారణ చర్యల గురించి తెలుసుకోవాలి.డెంగ్యూ ఈడెస్ ఈజిప్టి దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుంది. అధిక జ్వరం, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్, ఎడెమా మరియు హైపర్సెన్సిటివిటీ డెంగ్యూ లక్షణాలు. డెంగ్యూ వ్యాప్తిని నివారించడానికి ఉత్తమ మార్గం దోమలను దూరంగా ఉంచడం చాలా అవసరం. మీ కార్యాలయంలో లేదా ఇంటిలో దోమలను తిప్పికొట్టడానికి సిట్రోనెల్లా వంటి మొక్కలను ఇంట్లో పెంచడం వల్ల కూడా మంచిది. మీ శరీరమంతా కప్పే బట్టలు ధరించడం కూడా సహాయపడుతుంది.మీ పెదవులు నల్లగా మారడానికి ఈ అలవాట్లే కారణం ... ఇకపై చేయకండి ..!మీ పెదవులు నల్లగా మారడానికి ఈ అలవాట్లే కారణం ... ఇకపై చేయకండి ..!చికున్‌గున్యా దోమలు సాధారణంగా ఎయిర్ కండిషనర్లు, కూలర్లు, మొక్కలు, పాత్రలు మరియు నీటి పైపులలో నిలకడగా ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి. చికున్‌గున్యా ప్రధానంగా ఇటువంటి దోమల వల్ల వస్తుంది. ఈడెస్ అల్బోపిక్టస్ దోమ కాటు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. సాధారణంగా ఈ దోమలు మిమ్మల్ని రాత్రిపూట మాత్రమే కాకుండా పగటిపూట కూడా కొరుకుతాయి. శరీర నొప్పులు మరియు జ్వరం చికున్‌గున్యా రెండు సాధారణ లక్షణాలు. చికున్‌గున్యాను నివారించడానికి ఉత్తమ మార్గం దోమలను ఇంటి లోపల మరియు చుట్టుపక్కల ఉన్న నీటి నుండి దూరంగా ఉంచడం.బ్లడ్ క్యాన్సర్ ఇలా నిర్ధారణ చేయవచ్చు; మీకు ఈ లక్షణాలు ఉన్నాయా?బ్లడ్ క్యాన్సర్ ఇలా నిర్ధారణ చేయవచ్చు; మీకు ఈ లక్షణాలు ఉన్నాయా?మలేరియా అనోఫిలస్ ఆడ దోమ వల్ల మలేరియా వస్తుంది. వర్షాకాలంలో మలేరియా అత్యంత సాధారణ వ్యాధులలో ఒకటి. జ్వరం, చలి, కండరాల నొప్పులు మరియు బలహీనత మలేరియా ప్రధాన లక్షణాలు. మలేరియాను నివారించడానికి ఉత్తమ మార్గం మీ ఇంటి వాటర్ ట్యాంక్‌ను క్రమం తప్పకుండా శుభ్రపరచడం మరియు మీ పరిసరాలను శుభ్రంగా ఉంచడం.భుజాలపై కనిపించే బ్రా పట్టీ మచ్చలను తొలగించడానికి సింపుల్ టిప్స్భుజాలపై కనిపించే బ్రా పట్టీ మచ్చలను తొలగించడానికి సింపుల్ టిప్స్పరిశుభ్రత లేని ఆహారం మరియు నీరు తినడం వల్ల అతిసారం వస్తుంది. తయారుచేసిన ఆహారం దీనికి ప్రధాన కారణం. చికిత్స చేయగల వ్యాధులలో అతిసారం ఒకటి. విరేచనాలు రెండు రకాలు, తీవ్రమైన మరియు దీర్ఘకాలిక. మంచి విషయం ఏమిటంటే మీరు ఈ రెండింటినీ నిర్వహించగలరు. ఈ వ్యాధిని నివారించడానికి ఉత్తమ మార్గం వర్షాకాలంలో వేడినీరు తాగడం మరియు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తినడం.టైఫాయిడ్టైఫాయిడ్ ఒక నీటి ద్వారా వచ్చే వ్యాధి. దీనికి కారణం పరిశుభ్రత సరిగా లేదు. పరిశుభ్రమైన వాతావరణంలో తయారుచేసిన ఆహారం మరియు నీటిని తినడం టైఫాయిడ్ కు కారణమవుతుంది. టైఫి బ్యాక్టీరియా వల్ల టైఫాయిడ్ వస్తుంది. టైఫాయిడ్ లక్షణాలు జ్వరం, తలనొప్పి, బలహీనత, గొంతు నొప్పి మరియు గొంతు నొప్పి. ఎల్లప్పుడూ హ్యాండ్ శానిటైజర్‌ను ఉంచండి, అపరిశుభ్రమైన స్టాల్స్ నుండి తినకుండా ఉండండి మరియు టైఫాయిడ్‌ను నివారించడంలో వేడినీరు తాగండి.వైరల్ జ్వరంవైరల్ జ్వరం ఒక సాధారణ వ్యాధి, కానీ వర్షాకాలంలో ఇది చాలా సాధారణం. వైరల్ జ్వరం యొక్క సాధారణ లక్షణాలు అధిక జ్వరం, చలి మరియు దగ్గు. ఇది 3 నుండి 7 రోజుల వరకు ఉంటుంది.

## జాత్యహంకారం.. వెక్కిరిస్తూ బుక్కైన ప్లేయర్?

బెల్?గ్రేడ్?: జాత్యంహకారం, సెక్సీయెస్ట్ కామెంట్ల నేపథ్యంలో ఆటగాళ్లపై వేటు పడుతున్న ఘటనలు ఈమధ్య వరుసగా జరుగుతున్నాయి. అంతేకాదు పాత ఘటనల్ని సైతం తవ్వి తీసి.. విమర్శిస్తున్నారు. ఈ తరుణంలో సెర్బియన్? వాలీబాల్ ప్లేయర్ ఒకరు.. కోర్టులోనే జాత్యహంకార ధోరణిని ప్రదర్శించి వేటుకి గురైంది. జూన్? 1న థాయ్?లాండ్?, సెర్బియా మహిళా జట్ల మధ్య వాలీబాల్ మ్యాచ్? జరిగింది. మ్యాచ్? మధ్యలో సంజా జుర్డ్?జెవిక్? అనే సెర్బియన్? ప్లేయర్?.. థాయ్?లాండ్? ఆటగాళ్లను వెక్కిరిస్తూ సైగ చేసింది. ఇది థాయ్? ఆటగాళ్లు పట్టించుకోకపోయినా.. ఆమె అలా చేసినప్పుడు స్క్రీన్? షాట్స్ వైరల్ అయ్యాయి. దీంతో అగ్గిరాజుకుంది. ఈ ఘటనపై విమర్శలు వెల్లువెత్తడంతో సంజా తన ఇన్?స్టాగ్రామ్? ద్వారా వివరణ ఇచ్చుకుంది. తాను మ్యాచ్? ముగిశాకే థాయ్?లాండ్ టీంకు క్షమాపణలు చెప్పానని, ఇప్పుడు మరోసారి చెప్తున్నానని ప్రకటించింది.అయినా వివాదం చల్లారక పోవడంతో ఆమెపై రెండు మ్యాచ్?ల నిషేధంతో పాటు 16 వేల పౌండ్ల ఫైన్ కూడా విధించింది ఇంటర్నేషనల్? వాలీబాల్ ఫెడరేషన్?.


# ఆచార్య దర్శకుడికి మెగాస్టార్ పిలుపు.. ఎందుకంటే??



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 152వ సినిమా ఆచార్య. వరుస విజయాల దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో ఈ సినిమా రూపొందుతుంది. ఈ సినిమా పై మెగా అభిమానులలో రోజురోజుకి అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. మెగాఫాదర్ సన్ కలిసి నటిస్తున్న ఈ మల్టీస్టారర్ మూవీని మాట్నీ ఎంటర్టైన్మెంట్స్ కొణిదెల ప్రొడక్షన్స్ బ్యానర్ లపై నిరంజన్ రెడ్డి రాంచరణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమాకు ఆచార్య టైటిల్ అనౌన్స్ మెంట్ జరిగినప్పటి నుండే సినిమా పై హైప్ క్రియేట్ అయింది. ప్రస్తుతం ఆచార్య సినిమా షూటింగ్ చివరిదశలో ఉంది.ఈ సినిమా షూటింగ్ కేవలం 15రోజులు మాత్రమే బాలన్స్ ఉన్నట్లు టాక్. అయితే ఫ్యాన్స్ ఎక్సపెక్ట్ చేసినట్లుగా ఈ మూవీ నుండి అప్డేట్స్ ఒక్కొక్కటిగా ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. ఇదివరకు రిలీజ్ చేసినటువంటి ఆచార్య టీజర్ తో పాటు లాహేలాహే సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో మెగాపవర్ స్టార్ రాంచరణ్ కూడా ఓ కీలకపాత్ర పోషిస్తుండగా.. స్టార్ హీరోయిన్ పూజాహెగ్డే రాంచరణ్ జోడిగా కనిపించనుంది. అయితే ఈ సినిమాలో రాంచరణ్ సిద్ధ అనే పేరుతో విద్యార్థి సంఘానికి నాయకుడుగా నక్సలైట్ గా కనిపించనున్నట్లు తెలుస్తుంది. ఇక మెగాస్టార్ జోడిగా రెండోసారి కాజల్ అగర్వాల్ నటిస్తోంది.అయితే సినిమా రిలీజ్ సమయానికి కరోనా అడ్డుకట్టవేసింది. ఈ మెగా మల్టీస్టారర్ మూవీ మే నెలలోనే రిలీజ్ కావాల్సింది. కానీ కరోనా పరిణామాలు పరిస్థితులను తారుమారు చేసాయి. దేశంలో కరోనా విలయతాండవం చేస్తుండటంతో సినిమా మళ్లీ వాయిదా పడింది. అయితే తాజాగా అన్ని రాష్ట్రాలలో లాక్ డౌన్ సడలింపులు లభించడంతో సినిమా షూటింగ్స్ ప్రారంభించే పనిలో ఉన్నారు యాక్టర్స్ మేకర్స్. తాజాగా ఆచార్యకు సంబంధించి మెగాస్టార్ కూడా వర్క్ స్పీడప్ చేయాలనీ.. వీలైనంత త్వరగా షూటింగ్ కంప్లీట్ చేసేవిధంగా షెడ్యూల్ రెడీ చేయమని డైరెక్టర్ కు పిలుపునిచ్చినట్లు టాక్. మరి అసలే సంవత్సరాలుగా షూటింగ్ జరుపుకుంటుంది. త్వరగా ఫినిష్ చేస్తే బాగుంటుందని సజెస్ట్ చేసాడట మెగాస్టార్. ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు.

# ఎన్టీఆర్ 31 : మైత్రి వారి చర్చలు ఫలించినట్లేనా?

ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో తన 30వ సినిమాను చేయబోతున్నాడు. అతి త్వరలోనే షూటింగ్ ప్రారంభం కాబోతున్నాయి. ఎన్టీఆర్31 సినిమా కూడా ఇప్పటికే అధికారికంగా ప్రకటన వచ్చింది. ఎన్టీఆర్ మరియు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ



సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా జాన్వీ కపూర్ ను నటింపజేసేందుకు మైత్రి మూవీ మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నట్లుగా ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెల్సిందే. మైత్రి మూవీ మేకర్స్ బోనీ కపూర్ ద్వారా జాన్వీ కపూర్ ను ఈ సినిమాలో నటించాల్సిందిగా కోరారని కూడా వార్తలు వచ్చాయి.ముంబయి మీడియా వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం జాన్వీ కపూర్ ఒక తెలుగు సినిమాకు ఓకే చెప్పిందని అంటున్నారు. జాన్వీ కపూర్ చేయబోతున్న ఆ మొదటి తెలుగు సినిమా ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ కాంబో మూవీ అయ్యి ఉంటుందనిపిస్తుంది. ఎందుకంటే ఇటీవల ఆమె వద్దకు వెళ్లిన తెలుగు మేకర్స్ మైత్రి మూవీ వారు తప్ప మరెవ్వరు లేరట. అందుకే ఆమె ఓకే చెప్పింది మైత్రి వారి ఆఫర్ కే అయ్యి ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.శ్రీదేవి కూతురుగా హిందీ సినిమాల్లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకునేందుకు కెరీర్ ఆరంభంలోనే లేడీ ఓరియంటెడ్ చిత్రాలను చేసేందుకు ఆసక్తి చూపిస్తుంది. హిందీతో పాటు ఇదే సమయంలో తెలుగులో కూడా ఈమె నటించేందుకు ఓకే చెప్పిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని సినిమాలను ఈమె తెలుగులో చేసే అవకాశం ఉందని మీడియా సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. ఎన్టీఆర్ మరియు ప్రశాంత్ నీల్ కాంబో పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. కనుక ఇలాంటి సినిమా చేయడం వల్ల ఖచ్చితంగా జాన్వీ కపూర్ కెరీర్ గాడిన పడ్డట్లు అవుతుందని కూడా అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# రేప్ కేసుల గురించి చదువుతుంటే రక్తం సలసలా


ప్రజలు కరోనాతో చస్తున్నారు. ఇలాంటి మహమ్మారీ కష్టంలో ఓవైపు ఘోరమైన అత్యాచారాలు జరుగుతున్నాయి. అసలు మీరు మనుషులేనా? తలుచుకుంటేనే రక్తం మరుగుతోంది..!! అంటూ కోపాన్ని ప్రదర్శించారు రకుల్ ప్రీత్ సింగ్. ఓవైపు లోకం అల్లకల్లోలంగా ఉంటే కరోనాతో అల్లాడుతుంటే మానవత్వం మరిచారా? అని సూటిగా ప్రశ్నించారు రకుల్.ఇటీవల వార్తా పత్రికల్లో నిరంతరం అత్యాచారాల గురించి చదువుతున్నానని అలా చదివేప్పుడు కడుపు



రగిలిపోతోందని రక్తం సలసలా కాగిపోతోందని రకుల్ అన్నారు. ఈ కష్టకాలంలో ఒకరికొకరం సాయంగా ఉండాలి. మంచి మానవతతో ఉండాలి కానీ ఇలాంటి దారుణాలకు ఒడికడతారా? అంటూ రకుల్ సూటిగా నిలదీశారు.కోవిడ్ -19 సంక్షోభం చూసాక కూడా మానవత్వంతో మేల్కొనకపోతే అది అత్యంత పాశవికం అని అన్నారు రకుల్. ఇటీవల మానేసర్ లో ఒక అత్యాచారం కేసు గురించి చదివాను. నా రక్తం అలాంటి వార్తలను చదివేటట్లు చేస్తోంది. నా ఉద్దేశ్యం ఏమిటంటే ప్రజలు ఓవైపు చనిపోతున్నారు. ఈ మహమ్మారితో ప్రపంచం కష్టపడుతోంది. ఆపై ఇలాంటి దుర్మార్గపు వ్యక్తులు కూడా సంఘంలో ఉన్నారు. దీని నుండి బయటపడాలంటే ఏం చేయాలో నాకు తెలియదు. మమ్మల్ని మనుషులు అని పిలవాలా అని కొన్నిసార్లు ప్రశ్న ఎదురవుతోంది! అని ఆవేదన వ్యక్తం చేశారు.ఆనందంగా గడిపే క్షణాలు చాలా చిన్నవి.. చాలా అనూహ్యమైనవి. మీరు దానిని ఆ కోణం నుండి అర్థం చేసుకోవడం ప్రారంభిస్తేనే జీవితాన్ని చాలా భిన్నంగా చూస్తారు. మీరు ఈరోజును జీవించేటప్పుడు చిన్న విషయాలను కూడా విలువైనదిగా భావిస్తారు. కాబట్టి ప్రజలు మంచిగా మారుతారని నేను ఆశిస్తున్నాను" అని రకుల్ వ్యాఖ్యానించారు. మనిషికో మాట గొడ్డుకో దెబ్బ! మనుషులు మారతారనే ఆశిద్దాం.

# బన్నీ - బుచ్చిబాబు మధ్య కథా చర్చలు జరుగుతున్నాయా..?

అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప' అనే యాక్షన్ ఎంటర్టైనర్ లో చేస్తున్నాడు. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ పార్ట్ సంబంధించిన మెజారిటీ షూటింగ్ కంప్లీట్ అయింది. 'పుష్ప 1' చిత్రాన్ని ఈ ఏడాది రిలీజ్ చేసి.. పార్ట్-2 ని వచ్చే సంవత్సరం సమ్మర్ నాటికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఆ తర్వాత బన్నీ చేసే సినిమా ఏంటనేది ఇంకా క్లారిటీ రాలేదు.స్టార్ డైరెక్టర్ కొరటాల శివ తో అల్లు అర్జున్ ఓ మూవీ అనౌన్స్ చేశాడు కానీ.. 'పుష్ప' లేట్ అవుతుండటంతో ఎన్టీఆర్ వైపుకు షిఫ్ట్ అయ్యారు కొరటాల. దీంతో 'ఆచార్య' దర్శకుడితో బన్నీ సినిమా సెట్స్ మీదకు వెళ్ళడానికి కాస్త ఎక్కువ సమయమే పట్టేలా ఉంది. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ మరికొందరు క్రేజీబీడైరెక్టర్స్ ని లైన్ లో పెడుతున్నాడు. ఇప్పటికే 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ మరియు ఊర మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను లతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో లేటెస్టుగా దర్శకుడు బుచ్చిబాబు సానా కూడా అల్లు కాంపౌండ్ లో ప్రత్యక్షమయ్యాడు.'ఉప్పెన' సినిమాతో డైరెక్టర్ గా ఇండస్ట్రీలో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు బుచ్చిబాబు. ఈ సినిమా సక్సెస్ అవడంతో దర్శకుడికి వరుస ఆఫర్స్ వస్తున్నాయి. అయితే మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలోనే రెండో సినిమా చేయడానికి బుచ్చిబాబు కమిట్ అయ్యారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ తో స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో సినిమా చేయనున్నాడని వార్తలు వచ్చాయి. ఇటీవల తారక్ బర్త్ నాడు పెట్టిన పోస్ట్ తో వీరి కాంబోలో సినిమా ఉండబోతోందని హింట్ ఇచ్చారు. అయితే ఇప్పుడు ఉప్పెన దర్శకుడు.. అల్లు అర్జున్ ని మీట్ అవడం ఫిలిం సర్కిల్స్ లో హాట్ టాపిక్ గా మారింది.బన్నీ - బుచ్చిబాబు కలయిక సినిమా కోసమే అని.. కథా చర్చలు జరుపుతున్నారని టాక్ నడుస్తోంది. ఎన్టీఆర్ తో చేయాల్సిన సినిమా



ఇప్పట్లో కార్యరూపం దాల్చే అవకాశం లేకపోవడంతో బుచ్చిబాబు ఇతర హీరోల కోసం ప్రయత్నిస్తున్నారట. తారక్ 'ఆర్.ఆర్.ఆర్' - కొరటాల శివ - ప్రశాంత్ నీల్ సినిమాలను పూర్తి చేసిన తర్వాతే బుచ్చిబాబు గురించి ఆలోచిస్తాడు. అందుకే మైత్రీ టీమ్ బన్నీ - బుచ్చిబాబు కాంబో సెట్ చేయాలని చూస్తోందని టాక్ వినిపిస్తోంది. మరి 'పుష్ప 2' తర్వాత బుచ్చి తోనే అల్లు అర్జున్ సినిమా చేస్తాడేమో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**